వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు

## జగ్గన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ



16లో..

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

2 లో..

- అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 96.54 పోలింగ్
- అత్యల్పంగా హనుమకొండ జిల్లాలో 91.66 పోలింగ్
- శాసనమండలి పరిధిలో 25,797 మంది ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న 24,132 మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు
- బందోబస్తు నడుమ రిసెప్షన్ కేంద్రానికి తరలించిన బ్యాలెట్ బాక్సులు
- మార్చి 3న కౌంటింగ్





**ప్రభాతవార్త, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం శాసనమండలి పరిధిలో 12 జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఓటర్లు త్వరగా కేంద్రానికి వచ్చి ఓట్లు వేసినప్పటికీ పోలింగ్ సమయం ముగిసేంతవరకు సిబ్బంది తమ విధులను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగియగానే బ్యాలెట్ బాక్స్ లను భారీ భద్రత నడుమ నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్కు తరలించారు. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్ ఇలా త్రిపాఠి హనుమంతరావు లతోపాటు ఆయా జిల్లాల కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

# కోటగుళ్ళలో మహా శివరాత్రి జాగరణ



- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ
- నేత్రానందపర్వంగా శివ కల్యాణ మహోత్సవం
- కల్యాణ క్రతువులు నిర్వహించిన తహశీల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

**గణపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలీ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు.

16లో..



16 లో..

# పులికాదు... హైనా..

**దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దుగ్గొండి మండలం తొగర్రామయ్యపల్లిలో ఓ రైతు చేనులో పులిపాద ముద్రలు ఉన్నట్లు తెలియడంతో అటవి శాఖ అధికారులకు గురువారం సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సోమనాయక్ స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి వచ్చి పాదముద్రలను పరిశీలించారు. అయితే పులి పాదముద్రలు చాలా పెద్దగా ఉంటాయని గోర్ల గుర్తులు పడవని, ఇక్కడ గోర్ల గుర్తులు అధికారులు నిర్ధారించారు.



# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి

ఆయా జిల్లాల ఎస్పీలు కూడా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తపడ్డారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 కిలోమీటర్ల పరిధి వరకు ఎవరిని అనుమతించలేదు. ఆంక్షలు విధించారు. 12 జిల్లాల్లో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.సూర్యాపేట జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2664 మంది ఓటర్లు జిల్లాలో ఉండగా 25 30 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు . 94. 97 పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 4683 మంది ఓటర్లు ఉండగా 4433 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94. 66 పోలింగ్ నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 984 మంది ఓటర్లు ఉండగా 950 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 96.54 పోలింగ్ నమోదయింది. అత్యధికంగా పోలింగ్ శాతం యాదాద్రి భువనగిరి జిల్లాలో నమోదు అయింది.సిద్దిపేట జిల్లాలో 4 పోలింగ్ కేంద్రాలు ఉండగా 166 మంది ఓటర్లు 156 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 93. 98 పోలింగ్ నమోదయింది. జనగామ జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1002 మంది ఓటర్లు ఉండగా 945 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94. 31 శాతం పోలింగ్ నమోదయింది. హనుమకొండ జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా 5215 మంది ఓటర్లు ఉండగా 4780 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91. 66 పోలింగ్ నమోదు అతి తక్కువగా పోలింగ్ హనుమకొండ జిల్లాలోనే నమోదయినట్లు అధికారులు తెలిపిన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. వరంగల్ జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2352 మంది ఓటర్లు ఉండగా 2214మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94. 13 పోలింగ్ నమోదు అయింది. మహబూబాబాద్ జిల్లాలో 16 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1663 మంది ఓటర్లు ఉన్నారు.1571 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 94.47 శాతం పోలింగ్ నమోదయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాల గాను 329 మంది ఓటర్లు ఉన్నారు. 308 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 93.62 శాతం పోలింగ్ ములుగు జిల్లాలో 9 పోలింగ్ కేంద్రాలు ఉండగా 628 మంది ఓటర్లు ఉన్నారు. 583 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 92.83 పోలింగ్ నమోదయింది. భద్రాద్రి జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2022 మంది ఓటర్లు ఉన్నారు.1858 నంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91.89 పోలింగ్ నమోదయింది. ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాల్లో 4089 మంది ఓటర్లు ఉన్నారు.3804 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 93.03 శాతం పోలింగ్ నమోదయింది 12 జిల్లాల పరిధిలో 25,797 మంది ఓటర్లు ఉండగా 24,132 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 1665 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. శాసన మండల పరిధిలోని 12 జిల్లాల్లో 93. 55 శాతం పోలింగ్ నమోదు అయింది.వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. ఎస్పీలు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నమైన దాఖలాలు లేవు. ప్రతి రెండు గంటలకు ఒకసారి అధికారులు పోలింగ్ శాతాన్ని ప్రకటించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పరిశీలిస్తూ వివరాలను తెలియజేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 19 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. జంబో బ్యాలెట్ బాక్సులు కూడా ఏర్పాటు చేశారు. పోలింగ్ సమయం ముగియగానే అధికారుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను సీజ్ చేసి వచ్చిన వాహనాల్లోనే ఎక్కడ ఆపకుండా రిసెప్షన్ సెంటర్ నల్లగొండకు భారీ బందోబస్తు నడుమ తరలించారు. ఎక్కువ శాతం కేంద్రాల్లో తక్కువ సంఖ్యలో ఓటర్లు ఉండడంతో త్వరగా పోలింగ్ పూర్తయింది. ఎక్కువగా పురుష ఓటర్లే ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మార్చి మూడవ తేదీన కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల్లో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచారు. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంది. వెబ్ కాస్టింగ్ ద్వారా 12 జిల్లాల్లో పోలింగ్ సరళి పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా అన్ని జిల్లాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగును సాంకేతికంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. అందరి సహకారంతో పోలింగును ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మార్చి మూడున కౌంటింగ్ కౌంటింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.


## కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఫుల్ వర్క్‌లోడ్ తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులని కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డికి పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఒక దశాబ్దంపైగా పార్ట్ టైం అధ్యాపకులు ఎలాంటి పధోన్నతి లేకుండా పనిచేస్తున్నారు. రాబోయే పాలకమండలి సమావేశంలో పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ కోర్సులలో పనిచేస్తున్న 79 మంది అధ్యాపకులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పనిచేస్తున్న 57మంది అధ్యాపకులకి కాంటాక్ట్ అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పాలకమండలి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ శేషు డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ బిక్షపతి డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా డా.మంథనిశంకరయ్య



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ మంథని శంకరయ్య ను ఇంచార్జ్ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ఆచార్య ఎటూరి జ్యోతి అకాల మరణంతో ఈ ఖాళి ఏర్పడింది. అయన ఈ పదవిలో తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగుతారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మంథని శంకరయ్యను అబినందించారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు బీసీలకు కేటాయించాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యేల కోటాలో ఎన్నికలు జరగబోతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి అలాగే సామాజిక న్యాయంలో భాగంగా ఆరెండు ఎమ్మెల్సీ స్థానాలను ఎంబీసీలకు సంచార జాతులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిమండలి శాసనసభలో రాజ్యసభలో లోక్ సభలో ప్రాతినిధ్యం లేని ఎంబిసి, సంచార జాతులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత చట్టసభలలో నామినేటెడ్ పదవులలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సంచార జాతులకు ప్రాతినిధ్యం దక్కటం లేదు కాబట్టి ఈసారి ఎమ్మెల్సీల ఎంపికలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు దారా బోయిన సతీష్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనంలో కేరళ విద్యార్థులు



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

నెహ్రూ యువకేంద్ర వరంగల్ అధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఐదురోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం" లో భాగంగా కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన 27 మంది యువతి యువకులు కాకతీయ విశ్వవిద్యాలయంను సందర్శించి, విశ్వవిద్యాలయం చాల గొప్పదని, నిర్వహిస్తున్న కోర్సున్, వసతులు, విద్యార్థులకు ఉన్న అవకాశాల గురంచి తెలుసుకున్నారు. తెలంగాణా రాష్టానికి అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా వచ్చిన యువతి యువకులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ని, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్ చింతల, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహిత డాక్టర్ అకులపల్లి మధు తదితరలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ వెల్ఫేర్ సెంటర్ అద్వర్యంలో వరంగల్ మేడికవర్ హాస్పిటల్స్ సహకారంతో ఈనెల 28న ఉదయం7.30 నిమిషాల నుంచి సాయత్రం 5.00 గంటల వరకు విశ్వవిద్యాలయ సమ్మక్క ఉమెన్స్ హాస్టల్ లో "ఉచిత మెగా వైద్య శిబిరం" మహిళలకు కోసం నిర్వహిస్తునట్టు డైరెక్టర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా విచేసి శిబిరాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో విశిష్ట అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, గౌరవ అతిథులు గా కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ వ్యవహరిస్తారని, మహిళ విద్యార్థిని లు ఉపయోగించుకోవాలని అయన అ ప్రకటనలో తెలిపారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

*తరిగొప్పుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ



పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 16మంది ఓటర్లు ఉండగా అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 100 పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారి, తహసీల్దార్ నాగేశ్వర చారి తెలిపారు. ఏసిపి చేతన్ నిఖిల్, సిఐ అబ్బయ్య, ఎస్సై శ్రీదేవితో కలిసి ఎన్నికల సరళిని పర్యవేక్షించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. విధులలో ఆర్ఐ రవీందర్, బిఎల్ఓలు, ఆశాలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని తనిఖీచేసిన అదనపు కలెక్టర్

*నర్మెట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం



అడిషనల్ కలెక్టర్ పింకేషకుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఓపి రిజిస్టర్ పరిసరాలను, గదులను, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నూతనంగా నిర్మాణం అవుతున్న బిల్డింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టరుకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ మల్లికార్జున్ ఎంపీడీవో అరవింద్, ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, వైద్యాధికారి ఉదయ్‌కిరణ్, డాక్టర్ ప్రసన్న క్రిష్ణ, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు స్టాఫ్‌నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటి బస్సుడ్రైవర్లు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

మండలంలోని పాత్తేషాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మహేందర్ జనగామ ఆర్టీసీ హెయిర్ విత్ బస్ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న జనగామ డిపోకు చెందిన



హెయిర్ విత్ అసోసియేషన్ బస్సు డ్రైవర్లు గురువారం వారి ఇంటికివెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, 55వేల రూపాయలు ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బోనగిరి బిక్షపతి, ఉపాధ్యక్షులు చేవెళ్లి కొమురయ్య, బాల్నేరమేష్, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు, డ్రైవర్స్ కమలాకర్ రెడ్డి, చెవులరాజు, సిహెచ్.నాగరాజు, బోడరాజు, టి నర్సింహా, ఎన్ వెంకటేష్, యం.నాగరాజు, జి.లింగం, ప్రసాద్, రఫిక్, నరేష్, యూనియన్ డిపార్ట్మెంట్ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నర్సింహస్వామి గుట్టపై సాంస్కృతిక వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మిన ర్సింహస్వామి ఆలయం వద్ద సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి విద్యార్థులు, యువతీ యువకులచే కార్యక్రమాలు చేపట్టారు. అలాగే గుడి నిర్మాణంలో తనవంతు సహకారం అందిస్తున్న గ్రామానికి చెందిన దాత ఎర్ర నరేందర్‌రెడ్డిని కొనియాడుతూ సన్మానించారు. అలాగే స్థానిక ఆలయ పూజారి శివకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకోసం వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల రఘుపతి, మండల అనిల్, గందం నాగరాజు, అనుమాండ్ల మల్లేషం, రాదారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరుడు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సిద్దేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్దారు స్థానిక శ్రీ భ్రమరాంబ సిద్దేశ్వరాలయంలో సిద్దేశ్వరున్ని శివరాత్రి పర్వదినాన పూజాఅలంకరణలతో [illegible] అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి పలు అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయ అర్చకులు కిష్టమయ్య శాస్త్రి, సాయిశాస్త్రిలు వివిధ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు తరలివచ్చారు.

# అంబేద్కర్ సంఘం సమావేశం జయప్రదం చేయాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల స్థాయి సమావేశం జయప్రదం చేయాలని జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఈ నెల 28వ తేదిన ఉదయం 11 .30 నిమిషాలకు జరుగు తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జిల్లా స్థాయి నాయకులు, భవిష్యత్ కార్యవరణపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఓటింగ్ ప్రక్రియను తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తెలుసుకున్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉమ్మడి జిల్లాల



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చెన్నారావుపేటలో అధికారులు ఓటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మండల కేంద్రానికి చేరుకొని ఓటింగ్ సరళిపై ఆరాతీశారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి పలు అంశాలపైన చర్చించి వారి సలహాలు, సూచనలు అందించి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్, బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావకాశాల భూమి అమెరికా సంయుక్త రాష్ట్రాలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

విద్యా అవకాశాల భూమి అమెరికా సంయుక్త రాష్ట్రాలు" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షతన "ఎక్స్ప్లోరింగ్ ఎడ్యుకేషనల్ అపార్చున్యుటీస్ ఇన్ ద యుఎస్" నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అంకితభావం, పట్టుదల, మార్పుకు సిద్ధంగా ఉండటం లాంటి లక్షణాలతో అనుకున్నది సాధించ వచ్చున్నన్నారు. విశ్వవిద్యాలయంలో అకాడమిక్‌తో పాటు పూర్తిస్థాయి నైపుణ్యాలపెంపు దిశానపని చేస్తామన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు వారిపై వారు నమ్మకం పెంచుకోవాలి, ఫోకస్‌గా ఉండాలి నిరంతర విద్యార్థిగా ఉండాలన్నారు. హైదరాబాద్‌లోని యు.ఎస్ కోన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ అమెరికాలో అద్భుత విద్యాఅవకాశాలు ఉన్నాయన్నారు. టీచింగ్‌లో నూతన టెక్నాలజీ వినియోగం పెరిగిందన్నారు. అమెరికాలో 4వేలకు పైగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి అన్నారు. ప్రపంచస్థాయి విద్యార్థులు అమెరికాకు వస్తున్నారన్నారు. అమెరికాలో ఉన్నతవిద్యతో విద్యార్థి జీవితం మారుతుంది. భద్రతతో కూడిన విద్య ఉంటుందన్నారు. భారతీయ విద్యార్థులకు పబ్లిక్, ప్రైవేటు యూనివర్సిటీలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. విద్యార్థులు నెట్‌వర్క్ పెంచుకోవాలన్నారు. నైపుణ్యాలతో కూడిన ఉన్నత విద్య అమెరిక అందిస్తున్నది అన్నారు. విద్యార్థి జీవితం మారుతుంది అన్నారు. అదే విధంగా విద్యార్థులు లేవనెత్తిన సందేహాల ముఖ్యంగా ఆర్థిక సహకారం, చదువుతో పాటు ఉపాధి, వీసా నిబంధనలు, ఇంటర్న్ షిప్ తదితర అంశాలపై అడిగిన సందేహాలకు నివృత్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, అమెరికాలోని వ్యాపారవేత్త పులిరవి మాట్లాడుతూ ఎంతో మంది భారతీయులు అమెరికాలో ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. కష్టపడే మనస్తత్వం, టాలెంట్‌తో ముందుకు పోవచ్చు అన్నారు. భారతీయ విద్యార్థులకు టాలెంట్ కొరత లేదన్నారు. నేడు మన ముంగిట టెక్నాలజీ ఉందన్నారు. గతంలో చాలా అడ్డంకులు ఉన్నాయన్నారు. మన భవిష్యత్‌కు మనమే కారణమన్నారు. ఉద్యోగం పొందటం కాదు, ఉద్యోగార్థులు తయారు కావాలన్నారు. స్కిల్, టాలెంట్ ఉంటే ప్రపంచం మనముంగిట అన్నారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా మానవసహాయం లేకుండా ముందుకు పోలేమన్నారు. గత 15 సమవత్సరలల్లో జరిగిన మార్పు రేపు రెండు సంవత్సరాలలో జరగబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య పి. మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ చిర్రా రాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లు డాక్టర్ ఎన్. రమణ, డాక్టర్ కే. భిక్షాలు, బయో టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ శాస్త్రి తో పాటు ఇంజనీరింగ్, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్, బయో టెక్నాలజీ, కామర్స్, కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.








# మల్హార్ లో 75 పోలింగ్ ..ప్రశాంతంగా కొనసాగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

*మల్హార్ రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మండలంలోని కొయ్యూరు ఎం ఆర్ సి భవనంలోని పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి బి. శ్రీజ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 584 పట్టభద్రుల ఓట్లు ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 440 ఓట్లు పోలైనట్లు అందులో 297మంది పురుషులు,143 మంది మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించి, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలుపరచినట్లు కొయ్యూరు ఎస్సై



వడ్లకొండ నరేష్ తెలిపారు. పట్టభద్రుల ఓటర్లలో అధిక శాతం యువతీ యువకులు ఉండడంతో ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొన్నారు దీంతో పోలింగ్ శాతం భారీగా నమోదయింది.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధుకర్ పరామర్శ

*మల్హార్ రావుఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



మండలంలోని నాచారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిదురాల పురుషోత్తం ను మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ గురువారం పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేముల సంతోష్, ఉప్పుల రాజు, శంకర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్,పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మంథని మార్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ పుట్టపాక శ్రీనివాస్, మండల నాయకులు వాలా యాదగిరి రావు, నాచారం మాజీ సర్పంచ్ కాసాని రామయ్య శ్రీశైలం, నాచారం మరియు అన్నాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరి సది, ముత్యాల రాజేందర్ మరియు నాయకులు గాదె భాస్కర్, పాషా ఆకుల సమ్మయ్య, సుధాకర్, కాశవేని వెంకయ్య, కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ సరలని అడిగి తెలుసుకున్న శ్రీనుబాబు

*మహాముత్తారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో గురువారం మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పోలింగ్ సరలిని పరిశీలించారు. మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరిధిలో స్థానిక నాయకులతో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెన్నారెడ్డికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని గూడూరుకు చెందిన నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. దశాబ్దాల కాలంగా జెన్నారెడ్డి కుటుంబం కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతున్నదని, పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లో కూడా భరత్‌చందర్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ కార్యకర్తలకు అండగా నిలిచారని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపుకు అత్యధిక మెజారిటీ సాధించడంలో జనార్ధన్‌రెడ్డి కృషి ఎంతో ఉందని పిసిసి, ఏఐసిసి అధినేతలు దీనిని గుర్తించి ఆయనకు తగిన గుర్తింపును ఇవ్వాలని నరేష్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు.

# డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మెహ్రాజ్

*మల్హార్ రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు మండల వనరుల కేంద్రంలో గురువారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మొహరాజ్ ను ఉపాధ్యక్షుడిగా ఎం. శివకృష్ణ, కే మహేశ్వరి, ఎస్ సతీష్ లను, ప్రధాన కార్యదర్శిగా డి. చంద్రశేఖర్ మరియు కార్యదర్శులుగా సిహెచ్ తిరుపతి, బి కవిత, పి సత్యనారాయణ, ఎం రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో చేపట్టిన బిసి జన గణన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు ఇవ్వాల్సిన భృతి ఇప్పటికీ ఇవ్వలేదని వెంటనే ఆ భృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం జరిగి ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. అదేవిధంగా జయశంకర్ జిల్లాలో 2023 సెప్టెంబర్ నుండి 2024 మార్చి నెల వరకు సుమారు 7 నెలల పాటు కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లు పనిచేశారని వారికి ఇప్పటికీ ఇవ్వాల్సిన గౌరవ వేతనం నెలకు 12000 ఇవ్వలేదని వారికి వెంటనే చెల్లించాలని కోరారు. ఇప్పటికే చాలాసార్లు వారు అధికారుల చుట్టూ తిరిగారని మెమోరండాలు ఇచ్చారని నిరసనలు తెలిపారని అయినప్పటికీ ఇప్పటికీ ఇవ్వలేదని కాబట్టి వారికి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తదుపరి మలహర్రావు టేకుమట్ల మండలాల జోన్ బాధ్యులు ఈ వీరేశం మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ చెల్లించాలని మాకు రావలసిన ఐదు డిఏలు తక్షణమే విడుదల చేయాలని కోరారు.

# ట్రాక్టర్ డ్రైవర్,ఓనర్‌పై కేసు నమోదు

*నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



మండల కేంద్రం శివారు ఆకేరువాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్‌తోపాటు ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. గురువారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా కాలనీ వీదిగుండా ఆకేరువాగు నుండి ఇసును తీసుకుని వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పరిశీలించిన ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ గునిగంటి ఉమేష్‌తోపాటు ఓనర్ కర్నే సాయిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

*నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



శతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీకి నమ్మిన విదేయులు జెన్నారెడ్డి కుటుంబానికి చెందిన,మహబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉండి,ఇటీవల ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జిల్లాలోని 4గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకున్న చరిత్ర కలిగిన చరిత్రకారుడు భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. భరత్‌చందర్‌రెడ్డి సేవలను అదిష్టానం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# బహుజన వాదం గెలవబోతోంది

*తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో బహుజనవాదం గెలవబోతుందని ఎమెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ కు మద్ధతుగా ఎస్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసారు. శిబిరాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి పూఏల రవీందర్ సందర్శించి ఎన్నికల సరళిపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మూడు జిల్లాల బీసీ ఉపాధ్యాయులు ఐక్యత చాటారని, ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురి చేసేందరుకు పలువురు అభ్యర్థులు యత్నించారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పారని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలంటే తాను గెలవాలని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు. తీను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణజని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేసేందుకు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానిఇ కృషి చేశానని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు 6 నెలల మెటర్నిటీ లీవ్ కల్పించడంలో, మహిళా ఉపాధ్యాయులకు 60 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇప్పించడంలో, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తీసురావడంలో, పదవి విరమణ వయోపరిమితి పెంచడంలో తన పాత్ర ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు సుధాకరా చారి, నాయకులు గుంటుక యాకయ్య, గుంటుక శ్రీనివాస్, యాకూబ్ రెడ్డి, చంద్రప్రకాష్, హరికృష్ణ చారి, జాక్టో, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హసన్ పర్తిలో 96 శాతం పోలింగ్

*హసన్ పర్తి, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త.*

ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుని ఎన్నిక హసన్ పర్తి మండల వివరములు ఇలా ఉన్నాయి. మండలంలో మొత్తం ఓట్లు 784, పోలైన



ఓట్లు 751,ఇందులో 486 పురుష ఉపాధ్యాయులు, 265 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటింగ్ వేశారు, మొత్తం పోలింగ్ శాతం 96గా నమోదు అయినాట్లు పోలీగ్ అధికారి తెలిపాడు. ఈ ఎన్నికల నిర్వహణను యమ్ ఎల్ సి అభ్యర్థులు పులి సర్వోత్తమ్ రెడ్డి, పూల రవీందర్, అలుగుబెల్లి నరసింహారెడ్డి, సుందర్ రాజ్ తదితరులు పరిశీలించారు.విరితోపాటు భా జా పాకు సంబంధించిన రాజకీయ నాయకులు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, డాక్టర్. విజయచందర్ రెడ్డి తదితరులు హసన్ పర్తి పోలింగ్ బూత్ లో ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## జిల్లా కేంద్ర గ్రంధాలయానికి పుస్తకాలను బహుకరించిన వెలిదండి సుమలత

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి27:*

హన్మకొండ జిల్లా కేంద్ర గ్రంధాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వెలిదండి సుమలత విలువైన పుస్తకాలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికలో భాగంగా, రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వ



జూరీ వరకు ఎంపికైనందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వారు "నేషనల్ బుక్ ట్రస్ట్" లో శాశ్వత సభ్యత్వాన్ని కల్పిస్తూ, పదివేల రూపాయల విలువైన పుస్తకాలను సుమలతకు పంపారు. ప్రవేశ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఉద్యోగార్థులకు చాలా ఉపయోగపడే ఇట్టి పుస్తకాలను ఆమె గురువారం నాడు జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ కు సుమలత అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సుమారు పదివేల విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి బహుకరించినందుకు అభినందిస్తూ, గ్రంథాలయాలకు పుస్తకాలను అందజేయడం అనేది మంచి సంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక

*.శాయంపేట,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక ప్రశాంతంగా ముగిసినట్లు పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుని ఎన్నిక జరిగినట్లు వెల్లడించారు. ఈ మేరకు మండలంలో మొత్తం ఓట్లు 69 కాగా పోలైన ఓట్లు 68. ఇందులో 52 పురుష ఉపాధ్యాయులు, 16 మహిళా ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఆర్డీవో తో పాటు శాయంపేట తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, స్థానిక ఎస్సై జక్కుల పరమేష్, ఆర్ఐ రమేష్ ఖన్నా, ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ఉన్నారు.



## స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

### తెలంగాణ కేరళ అంతరాష్ట్ర యువజన సమ్మేళనంలో

### జిల్లా కలెక్టర్ ప్రావి ణ్య

*సుబేదారి , ఫిబ్రవరి 27,ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర సంస్క ృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత హోటల్ లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్ర భాషా , సంస్క ృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్క ృతి సాంప్రదాయ పద్ధతులను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఇక్కడి సంస్క ృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్క ృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్క ృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ, తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలుమార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్క ృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్క ృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్క ృతి సంప్రదాయాలను ఈ సందర్భంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ) పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళకు చెందిన 27 మంది యువతి యువకులు పాల్గొన్నారు.






## సాగుతున్న స్థానిక ఎన్నికలు

### తిష్ట వేసిన సమస్యల పరిష్కారానికి ఎసరు!

*(ప్రభాతవార్త పరకాల)*

సర్పంచ్ ల, వార్డు మెంబర్ల కాలపరిమితి పూర్తయి ఏడాది దాటింది. రేపుమాపు అంటూ స్థానిక ఎన్నికల నగారా మ్రోగడానికి వాయిదాల పద్ధతిలో స్థానిక సమరం కొనసాగుతోంది. డిసెంబర్ 2024 నుంచి పంచాయతీ ఎన్నికలు గెంతుతూ మే, జూన్ వరకు వాయిదా పడింది. పల్లెల్లో తిష్ట వేసిన సమస్యల అపరిష్క ృతంగా సాక్షాత్కరిస్తున్నాయి. ఎన్నికలు జరిగేదెన్నడూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేదెప్పుడో అని పల్లె జనం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆశావాహులు నిరీక్షిస్తున్నారు. కులగణన పేరుతో స్థానిక సమరం రిజర్వేషన్ లు కూడా ఖరారు కావలసి ఉంది. అప్పటికి స్థానిక సమరానికి సంపూర్ణత వస్తుంది. ఏడాది కాలంగా ప్రత్యేకాధికారుల పాలనలో పల్లె జనం సతమతమవుతున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు నాన తంటాలు పడుతున్నారు. గత పంచాయతీ పాలకవర్గాలు అప్పులు చేసి పల్లె ప్రకృతి వనం, అమరధామాలు, డంపింగ్ యార్డులు, సైడ్ కాల్వలు, రోడ్డు అప్పులు చేసి గ్రామాభివృద్ధికి పాల్పడితే వారికి ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడం పట్ల నిరసన వ్యక్తమవుతోంది. పదవులను వదిలి సర్పంచ్ లు కూలి పనులకు వెళ్లడం గమనార్హం. దేశానికి పల్లె సీమలే పట్టు కొమ్మలనే మాట వెనుకలు చెట్లు అనేవి ఉండేవి అందులో గూళ్లు కట్టుకొని మన పూర్వీకులు నివసించే వారట... ఇది పక్షులు మాట్లాడుకునే మాట అని రాజకీయ అనుభవజ్ఞులు అంటున్నారు.

## ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా!

### అసైన్ డ్ భూములపై గురి!

### ఎవరూ రాకుంటే భూకాసురులదే!

*(ప్రభాతవార్త పరకాల)*

ప్రభుత్వం నిరుపేదలకు నీడ కల్పించాలనే సదుద్దేశంతో నివాస స్థలాలు అందించింది. రెక్కాడితే తప్ప డొప్ప ఆడని దుర్భర స్థితిలో ఒక పూట అని మరో పూట పస్తులుండే దైన్య స్థితిలో జీవనం గడుపుతున్న వారెందరో అలాంటి లబ్ధిదారులకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం మంజూరు కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ప్రకటించింది. వాటిలో కొన్ని అమలు అవుతున్నాయి. మిగతా వాటిలో ఇల్లు ప్రధానమైంది. నివాస స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి రూ.ఐదు లక్షలు ప్రకటించింది. కాగా ఇందిరమ్మ ఇంయి నిర్మాణం పునాది వరకు జరిగితేనే విడతల వారిగా రూ. 5 లక్షలు విడుదల చేస్తామని నిబంధన పెట్టడంతో నిరుపేదలు హలూరు అవుతున్నారు. అలాంటిది ముందు రూ. లక్ష అందించినట్లయితే ఆ నిర్మాణాన్ని పరిశీలించి రికార్డు చేసి మళ్లి విడత డబ్బులు అందించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు. పేదింటి లబ్ధిదారుల నివాస స్థలంలో ఇందిరమ్మ మోడల్ ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. ఎవరికి నచ్చిన విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చు అని చెప్పిన పాలకులు తొలి విడత లక్ష అందించాలని కోరుతున్నారు. అలా పడావుగా ఉన్న గుంట, రెండు గుంటల ఇంటి స్థలాలపై భూకాసురులు గురిపెట్టారు. అలాంటి వాటిలో అసైన్ డ్ భూములు ఉండడం గమనార్హం. రాజకీయ అండదండలతో వైట్ కాలర్ లు నిరుపేదల భూములపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఎలాంటి ఆధారాలు లేకున్నా నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేస్తుండడం విశేషం.

## హనుమకొండలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

*ఫిబ్రవరి 27, ప్రభాతవార్త బాలసముద్రం :*

గురువారం హనుమకొండలో వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులు ఉదయం నుండే పలు పోలింగ్ కేంద్రాలలో బారులు తీరి ఉన్నారు. హనుమకొండలో జిల్లాలో 52 15 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 4780 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 91.66 శాతం ఓటింగ్ నమోదయింది. పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వరంగల్ సి పి అంబర్ కిషోర్ జూ లు పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. అనంతరం ప్రత్యేక వాహనాల ద్వారా కట్టుదిట్టమైన పోలీసు యంత్రాంగం ద్వారా బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లాకు తరలించడం జరిగింది

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### పోలింగ్ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. గురువారం ఎన్నికలు పురస్క రించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180 మంది, వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది, గోవిందరావుపేట్ మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి. ఎటునాగారం మండలంలో 46 ఓట్ల గాను 44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18, మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు.

# రైస్ మిల్లర్లపై బర్డ్ ఫ్లూ ప్రభావం

### నష్టాల బాటలో పౌల్ట్రీ ఫార్మ్, రైస్ మిల్లరు
### తౌడు, నూకలు,పరం కు తగ్గిన డిమాండ్



**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలను వన్కిస్తున్న బర్డ్ ఫ్లూ వ్యాధితో అటు పౌల్ట్రీ రంగం తీవ్ర నష్టాల పాలవుతుంది. పౌల్ట్రీ రంగంతో రైస్ మిల్లర్ల కు అవినాభా సంబంధం ఉండడంతో బర్డ్ ఫ్లో కారణంగా మిల్లర్లపై భారం పడి రైస్ మిల్లర్లు కూడా నష్టాల బాటలో కూరుకు పోతున్నారు. గత 15 రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి విజ్రుమించడంతో పౌల్ట్రీ రంగం కుదేల వుతుంది ఆంధ్రప్రదేశ్ లోనైతే ఏకంగా చికెన్ సెంటర్ లను మూసివేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో చికెన్ అమ్మకాలు నిలిచిపోయాయి. తెలంగాణలో సైతం దాని ప్రభావం ఉండడంతో ఇక్కడ కూడా చికెన్ నమ్మకాలు నిలిచిపోవడంతో పౌల్ట్రీ రంగంలో వినియోగించే తౌడు, నూకలు, పరం వినియోగం వందకు వందశాతం తగ్గిపోయింది. కోళ్ల పరిశ్రమలో కోళ్లకు దానాగా వినియోగించే తౌడు పరం నూకలు కొనుగోలుతో రైస్ మిల్లర్లకు ఆర్థికపరంగా లాభం ఉండేది ఈ క్రమంలో సుమారు కోళ్ల పరిశ్రమలో కోళ్ల అమ్మకాలు నిలిచిపోయి నెలరోజులు కావస్తున్నాడంతో మిల్లర్లపై పెనుబారం పడింది రైస్ మిల్లర్లు సీఎంఆర్ ధాన్యమును మిల్లింగ్ చేసి బియ్యాన్ని ఎఫ్సీఐకి సివిల్ సప్లై కి అందజేస్తారు మిగిలిన వైప్రొడక్ట్స్ అయినా నూక లు పరం తౌడును అమ్ముకొని ఖర్చులు ఎలా తీసుకుంటారు ఈ నేపథ్యంలో బర్డ్ ఫ్లూ కారణంగా పౌల్ట్రీ రంగం నిలిచిపోవడం తో దాని ప్రభావం రైస్ మిల్లర్లపై పడింది. దీనితో ములుగు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్లు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

*ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*

మండలంలో నర్సాపూర్ గ్రామంలో గురువారం నర్సాపూర్ గ్రామానికి చెందిన బారాస పార్టీ మాజీ మండల అధ్యక్షులు అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ గారైన అబ్బ రాజమ్మ 106 సంవత్సరాల శతాధి వృద్ధురాలు మృతి చెందగా ఆమె కుటుంబాన్ని సందర్శించి పరామర్శించిన అనంతరం అదే గ్రామానికి చెందిన సొల్లేటి నర్సిరెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా సందర్శించి అంతిమయాత్రలో పాల్గొని వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూ రాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడుమనోధైర్యం కల్పించాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘం అధ్యక్షులు కాసర్ల కుమార్ జిల్లా సీనియర్ నాయ



కులు గై.అశోక్. చంటి భద్రయ్య పి వీరమల్లు గౌడ్ మహమ్మద్ అలీ మియా చిగురు దేవేందర్ గాజుల శ్రీనివాస్ వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు. నర్ర భద్రయ్య వెంకటాపూర్ మాజీ ఎంపిటిసిలు దగ్గు ప్రభాకర్ రావు. సోషల్ మీడియా వారియర్స్ చిగురు దేవేందర్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగడ్డలో అంతర్గత రోడ్లు పని

### చేయని చేతిపంపు,,,!!
### తాగునీళ్లకు తప్పని అవస్తులు
### పట్టింపులేనట్లు అధికారులు నిర్లక్షంగా నాయకులు

**తాడ్వాయి ప్రభాతవార్త (28ఫిబ్రవరి)** వేసవికాలం వచ్చేసింది తాగునీటి ఎద్దడినెలకుంది. అదికారులు గాని ప్రజాప్రతినిధులు గాని గ్రామాలలో సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. మండలంలోని ఎర్రగడ్డలో అంతర్గత రోడ్లుపట్టించు కోక అద్వాన్నంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాగునీటీ కోసంగతంలో చేతిపంపును వేశారు.కాని నీళ్లు రావడంలేదు.తాగునీటికి కోసం గోసపడు తున్నామని,అంటున్నారు.వేసవి ఎండలు పెరుగు తున్నాయి. ఒక్కోక్కరోడ్డుకు 10 నుంచి 15 ఇండ్లు ఉన్నాయి తాగునీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వచ్చేది వర్షాకాలం రోడ్లుబాగుచేయక పోతె ఇబ్బందులు పడవలసిందే అనిగ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలకేంద్రానికి కూతవేటులో ఉన్న ఈగ్రామంలో నెలకున్న సమస్యలను మండల అభివృద్ధి అధికారులు కూడదృష్టిపెట్టక పోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. దూరంలో ఉన్నగ్రామాల్లో సమస్యలు ఇంకేమి పట్టించుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



# ములుగు వార్త

## విద్యార్థులు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

### మేకల మహేందర్, బానోత్ స్వామి దాస్



**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మల్లంపల్లి గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ కాలేజ్ (బాయ్స్ )లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, ఆస్థిహక్కు చట్టం గురించి, పోక్సో చట్టం గురించి, మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ప్రధానోపాధ్యాయులు జి. అంకయ్య, జె. రమేష్, చంద్రశేఖర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ ను ఢీ కొన్న లారీ

### భార్యాభర్తలు మృతి

*ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*





మల్లంపల్లి మండలం దేవనగర్ క్రాస్ వద్ద ఎక్సెల్ పై వస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఓవర్ టెక్ చేస్తూ ఢీకొనడంతో ఇద్దరు అక్కడి కక్కడే మృతి వీరి స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా బుధరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తులుగా సమాచారం.

## రాఘవరావు మృతి బాధకరం

### మంత్రి సీతక్క ఆవేదన

*తాడ్వాయి ప్రభాతవార్త (27 ఫిబ్రవరి)*

ఉపాద్యాయుడిగ పనిచేస్తు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత రాఘవరావుకే దక్కిందని,మంత్రిసీతక్క అన్నారు. మండలంలోని కామారం గ్రాస్తుడు కొర్నిబెల్లి రాఘవరావు ఆకస్మికంగ మృతి చెందడం బాధకరమన్నారు. కామారాన్ని గురువారం సందర్సించారు. ఈరోజు అంతక్రిలకు హాజరయ్యారు. కుటుంబ సబ్యులను ఓదార్చారు. కుటుంబం, పోషన గ్రామంలో పెద్దమనిషిగా మెదిలేదని, ఆయనలేని లోటు తీర్చలేనిద్దన్నారు. ఆకుటుంబాన్ని ఆదుకుంటామని, అండగా ఉంటామని తెలిపారు. ఉపాద్యాయుల్లో సైతం రాఘవరావు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. ఉపాద్యాయ సంఘంలో జిల్లాకేడర్ గాపనిచేస్తూ పోరాడి సమస్యలను పరిష్కరించేదని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లామహిళా కాంగ్రేస్ అద్యక్షురాలు రేగకళ్యాని సీనియర్ నాయకురాలు,ముంద్రాతి రాజశ్రీ, రేగ సూర్యనారాయన భూపతి జనార్ధన్ పార్థినాయకులు ,తదితరులు

# ఏజెన్సీలో మొక్కజొన్న స్కాం!

**పూత పూసెను, కాతకాయ లేదు,**
**పదహారు మందిరైతులు కాటాపురం వాల్లె,,**
**మిగతా గ్రామాల్లో మరికొంతమంది భాదితులు,**
**ఒక్కొక్కరురైతు 2 నుంచి ఏడు ఎకరాలు సాగు,**
**పలితంలేదు ఖర్చెక్కువ ఎకరానికి 40 వేలుపెట్టబడి అయ్యాయి,**
**ఎకరానికి 5 టన్నులు దిగుబడని ఆర్గవైజర్ తెలిపె,**
**నకిలిమొక్కజొన్న నట్టేట రైతుల్ని ముంచింది.**





**తాడ్వాయిప్రబాతవార్త(27ఫిబ్రవరి)** మొక్కజొన్న పంటను సాగుచేద్దామని రైతులుమోజు పడ్డారు. నకిలివిత్తనాలని గుర్తించక, సిన్ జంట కంపెని విత్తనాలను వేసి మోసపోయామని ,రైతులు లబో,దిబోమని గుండెలు బాదుకుంటున్నారు. నకిలిమొక్కజొన్నగా మండలం లోని కాటాపురం లో వెలుగులోకి వచ్చింది. మండలంలోని కాటాపురు బెస్తగుంపుకు చెందిన కోడిసతీష్ మూడేకరాలు, మహ్మద్ సాజీత్ ఖాన్,అయిదు ఎకరాలు, రామెల్లచిన్న లాలయ్య, మూడున్నర ఎకరాలు ,మ్రి నరేష్ మూడున్నర ఎకరాలు, పూనెం కృష్ణ మూడెకరాలు, రామెల్లరమేష్ రెండున్నర ఎకరాలు, పూనెంముత్తయ్య రెండున్నర ఎకరాలు, మణికంఠ ఆరుఎకరాలు, ఇదిలా ఉండగా ఇదెమండలం నర్సాపురంకు చెందిన చెల్లసీతారాములు తండ్రి,ముగ్గురు కుమారులు కలసి ఇరువై రెండు ఎకరాలు, తాడ్వాయికి చెందిన రాజిరెడ్డి మూడున్నర ఎకరాలు మొక్కజొన్న సిన్ జంట విత్తనం నాటారు. మొక్కజోన్నమొక్కనవంబర్ లో నాటాము, మొక్కపెరిగి కంకిపెట్టింది. కానిగింజలు కంకులకు లేవు ఆర్గనైర్ దగా,మోసం,,,!! మొక్కజొన్నవిత్తనాలు ఏపుగా పెరుగుతాయి అని(నూగూరు) వెంకటాపురం లోకూడ చాలామందికి ఇవేవిత్తనాలు ఇచ్చాము అని ఒక ఆర్గనైజర్ కాటాపురం కు నబంబర్ లో వచ్చాడు. మాయమాటలు చెప్పగా మేమంతా పైనతెలిపిన వాల్లమంతా జమ అయిమాట్లాడి సీడుగింజలను తీసుకున్నాము. గింజలు ఇచ్చి ఒక్కొక్కరికి కూలీల ఖర్చులు 5 వేలు ఎకరానికి ఇచ్చివెల్లాడు అతనిమాటలకు నమ్మినాము ఇప్పటికి ఇటువైపు గాక న్నెత్తి చూడలేదు. ఎప్పుడుపోన్ చేసిరమ్మాన్నా నాకుతీరిక లేదు. సమయం ఉన్నప్పుడు వస్తాము అనేది. మొక్కలుపెరి కంకులుకూడ వచ్చాయి. గింజలులేవు అప్పుడు మాకు అనిపించింది. మనంబోల్తాపడ్డాము ఇవినకిలివి అందుకే పిలిస్తె రావడంలేదు. అప్పటినుంచి ఇప్పటిదాక రాలెదు. మమ్మల్ని నట్టెటముంచాడు!! మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి ఎకరానికి దిగుబడి 5 టన్నుల దిగుబడి వస్తుందని నమ్మించాడు. మామద్దతు మీకె ఏమి అధైర్యపడకండి అనిచెప్పేది. అగ్రిమెంట్ ఇస్తాను అనితెలిపాడు అదికూడ ఇవ్వలెదు. ఎకరానికి రూ3600 దిగుబడిని చెల్లిస్తాము. అనితెలిపి,కూలీలకు డబ్బులు ఇవ్వలేదు, పనులు చేసిన కూలీలకు డబ్బులు ఇవ్వకలేకపోతె మెము ఇచ్చుకున్నాము. ఎకరాని ఒక్కొక్క రైతులు ఎకరానికి 40 వేలవంతున అయిదు,ముప్పై ఎకరాలకు, లక్షల రూపాయలను పెట్టబడి పెట్టి బోరు వేయించు కున్నాము. కూలీల డబ్బుల పోయాయి పంటచేతికి రాలేదని, లబొ,దిబొమని విలపించ సాగారు.మమ్మల్ని నిలువున నట్టేట ముంచాయన్నారు. కాటాపురం, బెస్తగుంపు, దామెరవాయి, నర్సాపురం సింగారం గ్రామాలకు చెందిన రైతులు మొక్కజొన్న పంటవద్ధకు విలేకర్లను తీసుకెల్లి పంటను చూపించారు నిలువున ముంచిన మొక్కజొన్న! మొక్కజొన్న పంట నిలువున ముంచిందని తెలిపారు. మంచివిత్తనం అని నమ్మించి లక్షలాది రూపాయలను మోసంచేసిండని ఆరోపించారు అప్పటికైన పంటనష్టం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతె కలెక్టర్ నుసంప్రదిస్తామని తెలుపారు. మంచిసీడని చెప్పుగ ఎనిమిది గ్రామాల రైతులు కలసి సీన్ జన్ మొక్కజొన్నవేశాము.గింజలు లేని కంకులు వచ్చాయి.మేమంతా కలుసుకుని సాగుచేసిన మొక్కజొన్న పంటవద్దకు వెల్లి చేసిపంటా పోయె, పొట్టుబడి పోయె ఇంట్లోకూడ పైసలు లేకుండా పెట్టుబడి పెట్టామని, అప్పుచేసి పంటవేశామని గుండొలు బాదుకుని రోదించసాగారు. నకిలి విత్తనాలు పెట్టిన విషయం ఊరంతా తెలవడంతొ ఇటునష్టపోయాం, అటుపరువు పోయిందని అకుటుంబాలు కన్నీటిపర్యంతం అయ్యారు చావో రేవు తప్ప ఏమిలేదని ఈ అంటున్నారు. నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. కలెక్టర్ స్పందించి నకిలి వ్యవ హారం పై దృష్టిపెట్టాలి!! జిల్లాకలెక్టర్ స్పందించి నకిలిమొక్కజొన్న రైతులను నిలువున ముంచిన కుంభకోణంపై దృష్టిపెట్టి విచారన చేపట్టాలని సాగురైతులు కోరుతున్నారు ఈనకిలి వ్యవహారం వెనక ఉన్న బడాబాబులు ఎవరో? అనేదివెలుగులోకి వస్తుంది. ఒకగ్రామం కాకుండా చాలాగ్రామాలలో పంట వేసెందుకు మాయమాటలతో నమ్మించినట్లు ఆరోపిస్తున్నారు. ఇంతటిపెద్దమోసం ఎక్కడ చూడలేదు అంటున్నారు. కొంపలుముంచె స్కాంచేశారని బాదితులు అంటున్నారు. ఇంకామమ్మల్నె బుకాయించి బెదిరించు తున్నాడు. మీముఖాలకు ఏమిచేయలేరు ఎడ్డిముఖాలు అని బెరించినట్లు తెలిపారు .

## ఏటూరునాగారం వార్త



## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**95.5 శాతం పోలింగ్**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసి న పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 46 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 44 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు, 95.5 శాతం పోలింగ్ జరిగినట్లు పోలింగ్ అధికారి వేణుగోపాల్తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల సరళి జరిగింది. వెబ్క్యామ్ ద్వారా ఎన్నికల అధికారులు పోలింగ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్ భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఆర్పీఎఫ్, సివిల్ సిబ్బందితో పహారా ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చెట్టును డీకొన్న కారు కొండపర్తి సమీపంలో దుర్ఘటన**
**మంగపేటలో విశాదచాయలు.**



**తాడ్వాయిప్రభాతవార్త(27ఫిబ్రవరి)** వేగంగా వెల్లుతున్నాకారు చెట్టును డికొన్నదుర్ఘటన చోటుచేసుకుంది. మంగపేట మండలానికి చెందిన ప్రసాద్ అనెవ్యక్తి కారులో మరొక ముగ్గురు బయలుదేరి బుధవారం రామప్పకు వేల్లారు. శివరాత్రి ఉత్సవాలను చూసి మంగపేటకు వెల్లెందుకు వెంటనె బయలుదేరారు.వేగంగా వస్తున్న కారు పస్రాదాటి కొండపర్తి వద్దకు రాగానె అదుపుతప్పి పక్కకు వెల్లిచెట్టును డికొట్టింది. ప్రమాదం బలంగా జరగదంతొ కారుముందుబాగం నుజ్జునుజౌ...ంది. కారునడుపుతున్న వ్యక్తి తలకుబలమైన గాయాలు కావడంతొ అందులోనె మృతిచెందాడు. మిగిలిన ముగ్గురుకి తీవ్రగాయాలు తగిలాయి. అంబులెన్స్ లొ ములుగు ఆసుపత్రికి తరలించారు. మంగపేటలో విషాదచాయలు నెలకున్నాయి. మృతిచెందిన ప్రసాద్ మంచివ్యక్తని అందరితొ నోట్లోనాలుక వలెనె మెదులుతాడని ఏజెన్సీమండలాలకు చెందిన ప్రజలు, మిత్రులు శ్రేయేబిలాషులు, స్నేహితులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీలొని అన్నిమండలాల్లో విషాదచాయలు నెలకున్నాయి. శివరాత్రిపండుగ కు రామప్పవెల్లిన సరదా పోయి అతని ఇంట్లో తీరని విషాదం నెల కుందంటున్నారు.తెలసిన వారంతా కన్నీటి పర్యంతం అయ్యారు. అంతెకాకుండా తాడ్వాయినుంచి పస్రామద్యలో తరచు లారీలు, కారులు, భైకులు అదుపు తప్పిచెట్లను డీకొనిప్రమాదాలు జరుగుతున్నాయి.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు:

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును విజయ వంతంగా వినియోగించుకున్నారు. మండలంలో ఓటర్లు 67 మెయిల్ ఓట్లు, ఫిమేల్ 41, మేల్ ఫిమేల్ కలిపి 108 ఓటర్లు ఉన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న మెయిల్ 64, ఫిమేల్ 38, మేల్ ఫిమేల్ ఫోటోలను కలిపి 102 ఓట్లు (94.44 ) శాతం పోలింగ్ నమోదయినట్లు పోలింగ్ ప్రొసీడింగ్ అధికారి నవీన్ తెలిపారు. ఉదయం పోలింగ్ కేంద్రాన్ని డిఎస్పి రవీందర్ సందర్శించి భద్రత చర్యలు పరీక్షించారు. పోలింగ్ కేంద్రంలో పలు సూచనలు అధికారులకు సూచించారు. పసర సిఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై అచ్చు కమలాకర్ ప్రత్యేక పోలీసు బలగాలతో ఉదయం నుండి పోలింగ్ ముగిసే వరకు పోలింగ్ కేంద్రం వద్ద భారీ భద్రత చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన అందరికీ పసర ఎస్సై అచ్చు కమలాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా సిపిఎం

**50 కిలోల బియ్యం అందజేత....**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఈ నెల 20వ తేదీన మెద్దులగూడెం గ్రామానికి చెందిన మాడే జగ్గారావు ద్విచక్రవాహనంపై పసర గ్రామానికి వచ్చి వెళుతూ ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి కుటుంబాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో గురువారం వారి గృహం వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గోవిందరావు పేట మండల కమిటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు . అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ మృతుని తండ్రి మాడె నరసయ్య కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. చేతికి వచ్చినప్పుడు కొడుకు మృతి చెందడం బాధాకరమని అన్నారు . భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, అంబాల మురళి, శాఖ కార్యదర్శి మంచోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన పోలింగ్ గురువారం పటిష్ట భద్రత మధ్య ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల పోలింగ్



కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 40 మంది ఓటర్లు ఉండగా అందులో 35 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, పోలింగ్ ముగిసేసరికి మొత్తం 87.50 శాతం పోలింగ్ నమోదైనట్టు పోలింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నమోదైన పోలింగ్ లో పురుషులు 25, స్త్రీలు 10 తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

**పటిష్ట భద్రత నడుమ పోలింగ్**

గురువారం జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ పటిష్టమైన భద్రత చర్యల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో ఓటింగ్ జరిగిందని ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని



ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గల పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. అధికారులకు, బందోబస్తు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ సెంటర్ ల పరిధిలో ఓటర్లను ఎవరూ కూడా ప్రభావితం చేయకుండా, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధంగా చూడాలని, తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఓటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పోలింగ్ సమయం ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని బందోబస్తు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పోలింగ్ సెంటర్ల సందర్శనలో ములుగు డిఎస్పీ రవీందర్, ములుగు సీఐ శంకర్, వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ పాల్గొన్నారు.

# భక్తులకు ఉచిత వైద్య సేవలు

## రామప్పలో ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని రామప్పలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం 26వ తేదీ నుండి 28 వరకు నాలుగు రోజులు మహాశివరాత్రికి వచ్చే భక్తుల కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ శిబిరం 24 గంటలు నిర్వహించే విధంగా, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో పనిచేసేటట్లు షిఫ్ట్ లు ఏర్పాటు చేసి రామప్పకు వచ్చే భక్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, నేటి వరకు 785 మందికి వైద్య సేవలు అందించామని వారు తెలిపారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున భక్తులు మంచి నీరు మరియు ఓ.ఆర్.ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ సూపర్వైజర్ పుష్ప కుమారి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశాలు పాల్గొన్నారు



# ఎల్కతుర్తి లో ఎడ్ల బండ్ల పందాల పోటీలు.....

## ఆంధ్ర తరహాలో పోటీలు ఆటో డ్యామేజితో బయటపడ్డ వ్యవహారం......

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలకేంద్రంలో బుదవారం రోజున 6గంటల ప్రాంతంలో సిద్దిపేట వరంగల్ నేషనల్ హైవే రోడ్డులో ఆంధ్ర రాష్ట్రములో సంక్రాంతికి పర్వదినాన జరుపుకునే విధంగా బుదవారం రోజున ఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివారాల ప్రకారం. బుదవారం ఉదయం అందాజ ఆరు గంటలకు గ్రామ శివారు లో కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా ఎడ్ల బండ్ల పందెంలు ఏర్పాటు చేసుకొని ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ రోడ్డు వైపు బండ్లతో వెళుతున్న క్రమంలో ఐతే సంపత్ తండ్రి రాజయ్య,వృత్తి ఆటో డ్రైవర్ గ్రామం ఎల్కతుర్తి సత్య సాయి గార్డెన్ దగ్గరలోని పెట్రోల్ బంక్ లో



నుండి పెట్రోల్ పోసుకొని బయటకి వస్తున్న క్రమం లో ఎడ్ల పందెంలో నీ పాల్గొన్న వ్యక్తి ఎడ్ల బండి నడుపుచున్న వ్యక్తి ఎలబోయిన రమేష్ తండ్రి రాజయ్య గ్రామాము దండే పల్లి అను కాగా ఎడ్ల బండి తో అతివేగంగా అజాగ్రత్త గా నడుపుతూ ముందు నుండి వచ్చి ఐత సంపత్ ఆటో కి తగిలించగా ఆటో అద్దం పగిలి ఆటో డ్యామేజ్ అయినా విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా అసలు విషయం .బైట పడ్డాయి విషం తెలుసుకోగ వివిధ గ్రామాలకు చెందిన 12 మంది వ్యక్తులు ఈ పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు పాల్గొన్న వారిలో 1). బెల్లి శ్రీధర్ తండ్రి రాజయ్య, గ్రామం కందుగుల 2). మేడిపల్లి ఎల్ల స్వామి తండ్రి లింగయ్య గ్రామం కందుగుల,3. ముస్కె మహేష్ తండ్రి ఐలయ్య గ్రామం కందుగుల 4). బావు బిక్షపతి, తండ్రి మొండయ్య గ్రామం కందుల5). సంఘం సతీష్ తండ్రి మొగిలి గ్రామం కందుగుల 6) ఎలబోయిన రాజు తండ్రి బొంద్యాలు,గ్రామం దండేపల్లి 7). పోతిరెడ్డి అరుణ్ తండ్రి శ్రీను గ్రామం దండేపల్లి 8). గొర్రె ఎర్రయ్య తండ్రి రామయ్య గ్రామం వీర నారాయణపూర్ 9) గ్యారంపల్లి పవన్ తండ్రి వేణు గ్రామం దేవనూరు 10). నా రెడ్డి వంశీ తండ్రి ప్రతాప్ రెడ్డి, గ్రామం శంభునిపల్లి 11). చేపూరి కుమార్ తండ్రి ప్రభాకర్ గ్రామ ముల్కనూరు ల పై మొత్తం 12 మంది కలిసి ఎడ్ల బండ్ల పందాలలో పాల్గొన్నట్లు తెలిపారు రోడ్డుపై అజాగ్రత్తగా వస్తూ నా యొక్క ఆటో కి ఢీకొట్టి ఆటోని డి కొట్టగా ఆటో పూర్తిగా ధ్వంసం కాగా బాధితుడు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఎస్సై ప్రవీణ్ కుమార్ 12 మంది పై కేసు నమోదు చేసి 24000 రూ నగదు తో పాటు 12 సెల్ ఫోన్ లను స్వాధీనప రచుకొన్నాట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు...

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

## భారీగా హాజరైన గ్రాడ్యుయేట్స్

భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;

పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మార్వో ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ 70 శాతం ఓటర్లు పాల్గొనగా టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో80 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం4 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ పూర్తి కాకపోయేసరికి అధికారులు సాయంత్రంఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాన్ని కాజీపేట ఏసిపి తిరుమలరావు పర్యవేక్షించారు. పోలింగ్ పూర్తయ్య వరకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ,ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బందితో పాటు రెవెన్యూ సిబ్బందిప విధమైన అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టంగా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించారు.






# చైర్మన్ గోవింద్ నాయక్ పరామర్శ

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలో నర్సాపూర్ గ్రామానికి చెందిన బారాస పార్టీ మాజీ మండల అధ్యక్షులు అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ అబ్బ రాజమ్మ (106) మృతి చెందగా ఆమె కుటుంబాన్ని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ



సంస్థ ఛైర్మన్ గోవింద్ నాయక్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సొల్లేటి నర్సిరెడ్డి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘం అధ్యక్షులు కుమార్, జిల్లా సీనియర్ నాయకులు అశోక్, భద్రయ్య, వీరమల్లు, అలీ మియా, దేవేందర్, శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు భద్రయ్య, మాజీ ఎంపిటిసి ప్రభాకర్, చిగురు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

## ఎల్బీనగర్ లో క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల తీరు పరిశీలన....

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ లో పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధి 21వ డివిజన్ ఎల్బీనగర్ గురువారం కొనసాగుతున్న పన్ను వసూళ్ల తీరును కమిషనర్ ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ ఐ లు బిల్ కలెక్టర్ల వారిగా రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, ఖచ్చితంగా ప్రతిరోజు 100 వసూళ్లు జరపాలని, సుదీర్ఘకాలం పన్నులు చెల్లించకుండా ఉన్న యాజమాన్యాలకు రెడ్ నోటీసులు అందజేయాలని, బడా బాకాయిదారుల జాబితా అందుబాటు లో ఉంచుకొని బృందాలుగా వెళ్లి వసూళ్లు జరపాలని, పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు హెచ్చరికలు జారీ చేయాలని , ఆర్వోలు పన్ను వసూళ్ల తీరును నిత్యం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి షహజాది బేగం ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సజావుగా ముగిసిన పోలింగ్

## -94.31శాతం పోలింగ్ నమోదు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో 94.31శాతంగా పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 12పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జనగామలో 94.13శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 6 జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో 89.29 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో 98.08 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 8 జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో 96.88శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9 జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో 100శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10 జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ లో 100శాతం, పోలింగ్ కేంద్రం నంబర్11 జెడ్పీపీఎస్ఎస్ బచ్చన్నపేటలో 87.14శాతం, పోలింగ్ కేంద్రం నంబర్12 జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్)లో 98.51శాతం, పోలింగ్ కేంద్రం నంబర్13 జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేటలో 96.77శాతం, పోలింగ్ కేంద్రం నంబర్14 జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో 97.87శాతం, పోలింగ్ కేంద్రం నంబర్15 జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో 93.62శాతం, పోలింగ్ కేంద్రం నంబర్16 జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్‌లో93.75శాతంగా పోలింగ్ నమోదైందని కలెక్టర్ వివరించారు. ఈ మేరకు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు 1,002కు గాను 945మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అలాగే పురుష ఓటర్లు 614కు గాను 584మంది, మహిళా ఓటర్లు 388కి గాను 361మంది తమ ఓటును సద్వినియోగించుకున్నారన్నారు. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామ పరిధిలో పురుష ఓటర్లు 307, మహిళా ఓటర్లు 204తో మొత్తం 511మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 291, మహిళా ఓటర్లు 190తో మొత్తం 481 మంది ఓటర్లు తమ తమ ఓటును ఉపయోగించుకున్నారన్నారు. పోలింగ్ కేంద్రం నంబర్ 6 జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో పరిధిలో పురుషఓటర్లు 46, మహిళా ఓటర్లు 38తో మొత్తం 84మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 44, మహిళా ఓటర్లు 31తో మొత్తం 75మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో పరిధిలో పురుష ఓటర్లు 34, మహిళా ఓటర్లు 18తో మొత్తం 52మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 33, మహిళా ఓటర్లు 18తో మొత్తం 51మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 8 జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో పరిధిలో పురుషఓటర్లు 20, మహిళా ఓటర్లు12తో మొత్తం 32మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 20, మహిళా ఓటర్లు 11తో మొత్తం 31మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 9 జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో పరిధిలో పురుష ఓటర్లు 8, మహిళా ఓటర్లు 8తో మొత్తం 16మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 8, మహిళా ఓటర్లు 8తో మొత్తం 16మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 10 జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ పరిధిలో పురుషఓటర్లు13, మహిళా ఓటర్లు 16తో మొత్తం 29మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 13, మహిళా ఓటర్లు 16తో మొత్తం 29మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 11 జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేట పరిధిలో పురుష ఓటర్లు 43, మహిళా ఓటర్లు 27తో మొత్తం 70మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 39, మహిళా ఓటర్లు 22తో మొత్తం 61మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 12 జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్) పరిధిలో పురుష ఓటర్లు 45, మహిళా ఓటర్లు 22తో మొత్తం 67మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 44, మహిళా ఓటర్లు 22తో మొత్తం 66మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 13 జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేట పరిధిలో పురుష ఓటర్లు 25, మహిళా ఓటర్లు 6తో మొత్తం 31 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 24, మహిళా ఓటర్లు 6తో మొత్తం 30 మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 14జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో పరిధిలో పురుష ఓటర్లు 30, మహిళా ఓటర్లు 17తో మొత్తం 47మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 29, మహిళా ఓటర్లు 17తో మొత్తం 46మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 15 జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురం పరిధిలో పురుష ఓటర్లు 32, మహిళా ఓటర్లు 15తో మొత్తం47 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 29, మహిళా ఓటర్లు 15తో మొత్తం 44 మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 16 జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ పరిధిలో పురుష ఓటర్లు 11, మహిళా ఓటర్లు 5తో మొత్తం 16మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 10, మహిళా ఓటర్లు 5తో మొత్తం 15 మంది ఓటర్లు తమ ఓటును వేశారని తెలిపారు. అదే విధంగా జిల్లాలోని 12 మండలాల్లోని 12 పోలింగ్ కేంద్రాల కు కేటాయించి న నాలుగు రూట్‌ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్‌లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.



# హరహర మహాదేవ.. శంభో శంకర

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ భక్తులు ఆలపించిన శివనామస్మరణతో కొడవటూరు సిద్దులగుట్ట పులకించింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన సిద్ధేశ్వరాలయంలో నాలుగు రోజులుగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలు గురువారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం గెలుపు ఆశీర్వాదంతో ఘనంగా ముగిశాయి. బుధ వారం అర్ధరాత్రి వేలాదిమంది భక్తుల మధ్య లింగోద్భావ పూజ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్దులగుట్ట జనసంద్రమైంది. ప్రధానపూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు అష్టదిక్పాలక బలిహరణ, అగ్నిపూజ, బలిపూజ నిర్వహించడంతో పాటు అర్చనలు, అభిషేకాలు చేశారు. మొదటగా ఓంనమఃశివాయ సహచర పూజారులతో కలిసి అగ్ని గుండాల వరకు చేరుకుని హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులు సైతం నిప్పులపై నడిచి భక్తిభావాన్ని చాటారు.

- ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు..:

దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఈవో చిందం వంశీ పర్యవేక్షణలో ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. వేడుకల విజయవంతంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, దేవాదాయ శాఖ అధికారులు, ఎన్సీసీ, ఆర్ఎస్ఎస్ వలంటీర్ల కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇఒ చిందం వంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి, వల్లాల సత్యనారాయణ, ఈర్ల శివరాములు, సుత్రేమి రామకృష్ణ, మంతపూరి రాములుగౌడ్, బాలబాస్కర్, నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి, కాసిరెడ్డి శ్రీనివాస్, పెలివెల్లి వెంకటయ్య, కిసరి రమేష్ ముదిరాజ్, సర్పంచుల ఫోరంమండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, అర్చకులు ఓం. నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్మికాంతరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్,లైటింగ్, స్టేజీ డెకరేషన్ దాత భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

- బ్రహ్మోత్సవాల విజయవంతంపై హర్షం..:

సిద్ధేశ్వరాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహిం చిన బ్రహ్మోత్సవాలు గురువారం అగ్ని గుండాలు, గెలుపు ఆశీర్వాదంతో ముగిసినట్లు ఆలయ వర్గాలు ప్రకటించాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివకల్యా ణాన్ని విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలు, భక్తులు, ఆలయ సిబ్బంది, నాయకులు, పోలీసులు, జర్నలిస్టులు, యువకులు, వలంటీర్లకు ఆలయ ఈవో చిందం వంశీ, చైర్మన్ ఆయుదాల మల్లారెడ్డి, ధర్మకర్తలు కృతజ్ఞ తలు తెలిపారు. కాగా, ఉత్సవాల జయప్రదంపై నిర్వా హకులు హర్షం వ్యక్తం చేశారు.

- నాలుగు రోజులుగా పలుశాఖల అధికారుల సేవలు భేష్...:

బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నర్మెట సిఐ అబ్బయ్య పర్యవేక్షణలో స్థానిక ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల ఇలాంటి అసౌకర్యాలు కలవకుండా నాలుగు రోజులపాటు స్థానికంగా ఉంటూ వాహనాల పార్కింగ్ శివపార్వతుల కళ్యాణంలో ఎలాంటి సమస్యలు రాకుండా తమ సిబ్బంది తో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించిన పోలీస్ అధికారులు బ్రహ్మోత్సవాల్లో నిత్యం వీధి దీపాల వెలుగుల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా బచ్చన్నపేట మండల విద్యుత్ శాఖ అధికారి రాజకుమార్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది సిబ్బంది విద్యుత్ సంబంధించిన పూర్తి విషయాల పై నిత్యం పర్వేక్షిస్తూ నాలుగు రోజులపాటు అక్కడే ఉండి సేవలందించడంతో ఎలాంటి సమస్యలు రాకుండా విజయవంతం కావడంలో విద్యుత్ శాఖ పాత్ర కీలకం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి ఆధ్వర్యంలో నిత్యం అందుబాటులో ఉండి సేవలందించడంతో వైద్య ఆరోగ్యశాఖ తమ పనిలో నిమగ్నమయ్యారు ఇలా ప్రతి శాఖ బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకొని విజయవంతంలో కీలక భూమిక పోషించారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

ప్రజలు పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ పరిశీలన అనంతరం అదేదారిలో గల ఓ బట్టల షాప్‌లో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఆస్తి పన్ను వసూలు విధానాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో సదరు బట్టలషాప్ యజమాని చెల్లించాలిసిన పన్ను మొత్తాన్ని



కలెక్టర్ చేతుల మీదుగా కమిషనర్‌కి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పన్నువసూళ్లు వేగవంతంగా జరుగుతుందని, గ్రామపంచాయతీ స్థాయిలో 95శాతం పన్నువసూళ్లు పూర్తి అయ్యిందని, మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 44శాతం పన్నువసూళ్లు అయ్యాయన్నారు. ఇందుకోసం మున్సిపల్ పరిధిలో 30యాక్షన్ టీమ్, స్పెషల్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. మార్చ్ 31వరకు వందశాతం పన్ను వసూళ్లు జరిగేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. పన్ను చెల్లించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదని. పట్టణ అభివృద్ధికి పన్ను చెల్లింపులు ఎంతో కీలకమన్నారు. అభివృద్ధికి నిధులు సమకూరాలంటే పౌరులు సకాలంలో పన్నులు చెల్లించాలని దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. బకాయిదారులు కూడా సకాలంలో పన్ను చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాదేవస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని శివపార్వతుల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ మోసిన్ ముస్తఫా అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ రేణుక దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం, ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ శ్రీ మహాదేవ స్వామికి అర్చనలతోపాటు మహాదేవ స్వామికి అన్నపూజ కార్యక్రమం చేశారు భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ మోసిన్ ముస్తఫా, ఎస్ఐ నరేష్‌యాదవ్‌లను ఆలయ కమిటీ శాలువాతో సన్మానం చేశారు. సిఐ మాట్లాడుతూ మహాదేవ స్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉంటాయని, ప్రతీఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకిందికృష్ణమూర్తి బచ్చు చిరంజీవులు, లగిశెట్టి లింగయ్య, పోకల పోషనాదం, బాలరాజు, కొన్ని రమగందే మంజుల, గందే సునీత, కూరెల్లి రాధా, బచ్చు శ్రీలక్ష్మీ, లగిశెట్టి వరలక్ష్మీ, లగిశెట్టి మహేశ్వరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు వరాలు రైతులకు భారాలు తగవు

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతులపై పెను భారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె




కుమారస్వామి, ఏఐఏడబ్ల్యూయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్‌లు అన్నారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్), ఎఐఏడబ్ల్యూఎఫ్ కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు- రైతుల వ్యవసాయంపై ప్రభవం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బిఎన్ హాల్లో ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్నల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికి, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికి పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మార్కెట్లో దోచుకునే విధంగా రైతులు భూములను, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైతాన్ని తేటతెల్లం చేస్తున్నారు. దేశీయ రైతుల వ్యవసాయాన్ని ప్రోత్సహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు, మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలో లభిస్తున్నాయని ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడేలా ఎరువుల సబ్సిడీ తగ్గించి సేంద్రీయ వ్యవసాయిన్న ప్రోత్సహించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించేలా కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. పలు సమస్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో జక్కుల నరసింహ, ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి రాయబండి పాండరంగం, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏపూరి సోమన్న, కుర్ర రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వరికెల కిషన్, మానస, మోహన్‌నాయక్, మారయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదన్నపేట కట్టపై ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండలంలోని మాదన్నపేట చెరువు కట్టపై శివాలయంలో బుదవారం రాత్రి ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి ఏర్పాట్లను చేశారు. బుదవారం రాత్రి పూజారులు శివాలయంలో పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి నర్సంపేట పట్టణంతో పాటు కమలాపురం, మాదన్నపేట, బాంజిపేట, ముత్తోజిపేట, ఇటుకాలపల్లి, పర్శునాయక్‌తండా, నారాయణతండా గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి వేళ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులు తెల్లవార్లు నిద్రహారాలు మాని జాగారాలు నిర్వహించారు.



## ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన బిజెపి నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వరంగల్ నల్గొండ, ఖమ్మం, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణ పోలింగ్ కేంద్రాలను బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పరిశీలించారు. టిపియూఎస్, బిజపి శ్రేణులను కలిసి ఓటింగ్ శాతాన్ని తెలుసుకొని జిల్లా వ్యాప్తంగా



మద్యాహ్న 12 గంటల కు 46.81 ఓటింగ్ నమోదు కాగా వంద శాతం ఓటింగ్ పెంచే విధంగా కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జి కట్ల రామచందర్‌రెడ్డి, గుడిపూడి రాధకృష్ణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంపెల్లి రాజేందర్, ఠాకూర్ రవీందర్‌సింగ్(చిన్న) బిజెవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్‌గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, బాల్నె జగన్, నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్‌సింగ్, రాము, మదన్, పోనుగోటి రవీంద్రచారి, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, పోలు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని ఉపముఖ్యమంత్రి నివాసం ప్రగతి భవన్లో ఉపముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర



ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఇల్లు, పెన్షన్ల పథకాలను త్వరితగతిన అమలు చేయాలని చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంట తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సి పోలింగ్

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఓటర్లు 60మందికి సాయంత్రం 4గంటల వరకు 55 ఎమ్మెల్సి ఓట్లు నమోదయ్యాయి. పోలీసు బందోబస్తు మధ్యలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 91.67 శాతం నమోదైంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, పోలీసులు రంజిత్‌కుమార్, కుమారస్వామి, వేణు, నాగభవ్య, పూర్ణచందర్, ఆర్ఐ రాంబాబు, మురళి, సారంగం పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రజలకు అందుబాటులో 108 సేవలు

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారికి ఒక ఫోన్ కాల్‌తో 108 వాహనం అందుబాటులో ఉంటుందని వరంగల్ జిల్లా 108 మేనేజర్ పి.రాజ్‌కుమార్ అన్నారు.



మండల కేంద్రంలో గురువారం 108 వాహనం, 102, 1962, వాహనాలను తనిఖీ చేశారు. ముందుగా పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను మానిటరింగ్, ఆక్సిజన్ పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు 108 వాహనం ఫోన్ చేయగానే మీ ముందు వాలుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి నర్సింగరావు, పైలెట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నెక్కొండలో ప్రశాంతంగా ముగిని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

నెక్కొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ గురువారం నెక్కొండ మండల కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండల కేంద్రంలోని



జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం 71 మంది ఓటర్లు ఉండగా అందులో 69 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నెక్కొండ తహీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని డిసిపి రవీందర్ పరిశీలించి ఎలాంటి అటుపోట్లు జరగకుండా సిబ్బందికి తగిన సలహాలు సూచనలు అందించారు. ఆయన వెంట నెక్కొండ సిఐ శ్రీనవాస్, ఎస్ఐ మహేందర్, పిఎస్ఐ మహేష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్, సిబ్బంది రమేష్, అన్వర్ అక్బర్, నరేష్‌లు ఉన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులంతా పోలింగ్ కేంద్రాన్ని తరలివచ్చారు. మొత్తం 59 ఓటర్లకు గాను 56 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోగా 94.91 శాతం ఓట్లు పోలైనట్లు పోలింగ్ అధికారి రవి తెలిపారు. కాగా ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

## తాటి రామచంద్రం వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చౌటుప్పల్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి వేడుకలను స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుర్వి నర్సింహగౌడ్, ఎంఎ.ఖయ్యూం, సామకూర రాజయ్య, నల్ల నర్సింహ, ఎస్‌కె.జానీబాబు, చింతల సాయిలు, చెరుకు లింగస్వామి, ఊదరి నర్సింహ, వర్కాల రవి, ఎండి.చాంద్‌పాషా, ముత్యాల గణేష్, బొడిగె బాలకృష్ణ, ఊదరి యాదయ్య, చెరుకు లింగస్వామి తదితరులున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నతా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 109 ఓట్లు ఉండగా 103 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 56 మంది పురుషులు, 47 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 97.16 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ హరికృష్ణ తెలిపారు.

## గొల్లగూడెం రోడ్డుకు మరమ్మతులు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని గొల్లగూడెం రోడ్డులో ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను మహా శివరాత్రిని పురస్కరించుకుని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ స్పందించి తన సొంత నిధులతో గొల్లగూడెంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా రోడ్డులో మట్టి పోయించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ బిజెపి నాయకులు లింగస్వామి, గోదుమగడ్డ నరేందర్‌రెడ్డి, మధురెడ్డి, రజింత్‌రెడ్డి, సుర్వి వెంకటేశంగౌడ్, నరేష్‌గౌడ్ గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాయలంలో కొలువైన శ్రీ రామ లింగేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఊరిగింపును ఆయన ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు పాలకుర్ల సతీష్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్యగౌడ్, బిజెపి ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, దాసోజు వెంకటాచారి, భాస్కర నర్సింహ, వీరమల్ల కేశవులు, పాలకుర్ల గిరి, జక్కర్తి భిక్షం, సూరపల్లి జవహార్, బిజెపి నాయకులు తదితరులున్నారు.

## పశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో గురువారం నిర్వహించిన ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉదయం o 8 గం.ల నుంచి సాయంత్రం 4గం.ల వరకు నిర్వహించిన పోలింగ్ 95.03 శాతంగా న మోదైంది. గరిడేపల్లిలో మొత్తం 94 మంది ఓటర్లకు గాను 89 మంది టీచర్లు, అధ్యాపకులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే హుజూర్‌నగర్‌లో మొత్తం 185 మందికి గాను 178 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మఠంపల్లిలో మొత్తం 34 మంది టీచర్ ఓటర్లు ఉండగా అందరు ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగింది. అలాగే నేరేడుచర్లలో 95 మందికిగాను 88 మంది ఓటుహకు గ్గను వినియోగించుకున్నారు. పాలకీడులో 22 మందికిగాను 20మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మేళ్లచెరువులో 21 మంది ఓటర్లకుగాను 20 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. చింతలపాలెం లో 12 మందికిగాను 11 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 463 మందికి 440 మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆయా పోలింగ్ కే ంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 131 వ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా మొత్తం 46 మంది ఓటర్లు ఉండగా 43 మంది ఓటు హక్కును పోలింగ్ సమయం ముగిసే వరకు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 25 మంది, మహిళలు 18 మంది ఓటు వెయ్యగా 93.47 శాతం వినియోగించుకున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. పోలింగ్ సరళిని ఆర్డీవో కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట ఏసిపి సైదులు పరిశీలించారు. పోలింగ్ బూత్ వద్ద స్థానిక ఎస్సై కృష్ణయ్య భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

## కూరెళ్ల త్రికూట ఆలయంలో అన్నదాన కార్యక్రమం

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

మండలంలోని కూరెళ్ల గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా త్రికూట శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ మోతె పూలమ్మ,అన్నదానం దాతలు ఇరుకుల్ల లావణ్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, నాయకులు రమేష్, పాపయ్య , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం

బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్మించే శివాలయం పునర్నిర్మాణం, బ్రహ్మోత్సవాలకు గాను గ్రామానికి చెందిన రావుల నవీన్ కుమార్ 31,116 రూపాయల ఆర్థిక అందజేశారు. సహాయాన్ని కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవి కుమార్ , ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జంగయ్య యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మక్తాల శ్రీశైలం గౌడ్, అల్వాల కాటమయ్య గౌడ్,పంజాల రామారావు గౌడ్ ఎలిమినేటి శంకర్ రెడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ కార్మికు కుటుంబాల సంక్షేమమే రెయిన్ ఇండస్ట్రీస్ ధ్యేయం

మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇ ండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ పరిశ్రమలో గురువారం జరిగిన ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్, పిఆర్‌వో, ఆర్గనైజేషన్ నిధి ఆఫ్‌కే నికట్ సమావేశంలో పరిశ్రమ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాంరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలో పని చేస్తున్న ఉద్యోగుల, కార్మికుల, వారి వారి కుటుంబాల సంక్షేమమే ప్రధాన ఆశయమని అన్నారు. ఉద్యోగ, కార్మిక కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. ఉద్యోగుల భవిష్యనిధి, అవగాహన మరియు పిఎఫ్ ఫండ్ గురించి ఉద్యోగ కార్మికుల పొదుపుల గురించి, భవిష్యత్ గురించి చరి ంచారు. ఉద్యోగ కార్మికుల ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ మంచిగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రాంబాబు,నోడల్ ఆఫీసర్ రాం ప్రసాద్,డీజీఎం చెరుకువాడ వెంకటేశ్వరరావు,రాజశేఖర్‌తోపాటు పరిశ్రమ అన్ని విభాగాల




## శివపాతాక జెండా ఆవిష్కరణ

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో గల శాఖలో మహాశివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరించారు.ఇన్చార్జి బికె చంద్ర అక్కయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ స్థాపించి నేటికీ 89 సంవత్సరాలు పూర్తయిందని,స్వయంగా పరమశివుడు ద్వారా స్థాపించబడినటువంటి ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో చేస్తున్న ఉచిత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎం బాలేశ్వర్, బికె రామేశ్వర్, ఎం శ్రీనివాస్, బ్రహ్మచారి, బికె ముత్తిరెడ్డి, బికె అరుణ, ప్రేమలత, సరస్వతి, లావణ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాలు అందించిన స్థానిక నాయకులు

వలిగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ మైసయ్య అనారోగ్యంతో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి అతని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట జడిగే భిక్షపతి, మొగిలి పాక రమేష్, సురేందర్, శేఖర్ రెడ్డి, ముత్యాలు, దుర్గయ్య, చంద్రయ్య, నవీన్, స్వామి తదితరులు ఉన్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి సత్తిరెడ్డి అతని పార్థివ దేవం పై పూలమాలలు వేసి నివాళులర్పించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, ముద్దసాని రఘుపతి రెడ్డి, యాస అంజిరెడ్డి, నరేందర్ చారి, పాపయ్య, జరిగె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



:అల్ ఇమాం విద్యా సంస్థ ప్రతినిధి షహీద్ ఫహీం హైదరాబాద్ వారి సౌజన్యంతో గురువారం భువనగిరి లోని పారిశ్రామిక వాడలో అల్ ఇమాం సంస్థ ఉపాధ్యక్షుడు, ప్రాజెక్టు ఇంచార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం పేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకేజ్ లు పంపిణీ చేశారు. పవిత్ర రమజాన్ మాసంలో అందరితో సమానంగా పేదలు సైతం ఉపవాస దీక్షలు (రోజాహ్) పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సయ్యద్ అద్నాన్ రజా, షియా ముస్లిం పెద్దలు లాయఖ అలీ పాల్గొంటున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

రామన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 139 పోలింగ్ కేంద్రంలో మొత్తం 59 ఓట్లకు గాను 57 ఓట్లు పోల్ అయ్యాయని, ఇందులో 35 పురుషులు, 22 మహిళలు ఉన్నారని సహాయ ఎన్నికల అధికారి, తాసిల్దార్ లాల్ బహదూర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144 సెక్షన్ తో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని సాయంత్రానికి ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

గార్ల, ఫిబ్రవరి27 (ప్రభాతవార్త):

అహ్లాదకరమైన వాతావరణంలో సరదగా గడిపి ప్రమాదవశాత్తు చెరువు కట్టపై నుండి పడి మృతిచెందిన విషాదసంఘటన బుధవారం మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం గ్రామానికి చెందిన కత్తి జంపన్న(47) అనే వ్యక్తిని గార్లకు చెందిన వ్యక్తి సీతంపేట గ్రామ సమీపంలోని గార్ల పెద్దచెరువు కట్టపై సరదగా పార్టి చేసుకుందామని అహ్వానించాడు. బయ్యారం గ్రామం నుండి పెద్దచెరువు కట్టపై తనస్కూటిపై వచ్చి సరదగా పార్టి చేసుకొని తిరిగి తనస్కూటిపై కట్టపై నుండి వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు 13ఫీట్ల ఎత్తున్న కట్టపై నుండి కిందున్న అలుగు చప్తాపై పడగా తలవెనుక భాగంలో బలమైన గాయమై రక్తస్రావం కాగా వెంటనే 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం హుటాహుటినా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు మృతుడి భార్య కత్తిశోభ ఫిర్యాదులో పేర్కోని పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఆటో బోల్తాపడి ముగ్గురికి తీవ్రగాయాలు

మరిపెడ,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడి ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ సమీపాన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మరిపెడ మండలం చిల్లంచెర్ల గ్రామ శివారు లచ్చిరాం తండాకు చెందిన భూక్య అనిత, విజేందర్, అజ్మీర కౌసలీలు గురువారం ఉదయం కురవి వీరభద్రస్వామిని దర్శించుకొని ఆటోలో కురవి నుండి మరిపెడకు తిరుగు ప్రయాణంలో మరిపెడ బంగ్లా వద్ద డ్రైవర్ సడన్‌బ్రేక్ వేయడంతో ఆటో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

మరిపెడ,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):

నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని ఎమ్మెల్సీ ఎన్నికల సెక్టార్ అధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండల పరిధిలో ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 49పోలింగ్ కేంద్రంలో 91ఉపాధ్యాయ పట్టభద్రులు ఉండగా పురుషులు 64, స్త్రీలు 26, మొత్తం 90ఓట్లు పొలైయ్యాయని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో మరిపెడ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్, నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరభద్రస్వామి కళ్యాణం

## -భక్తులతో కిటకిటలాడిన ఆలయం ప్రాంగాణం

కురవి,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణం కమనీయంగా వైభవోపేతంగా నిర్వహించారు. అమ్మవారి, స్వామివారి ఉత్స వమూర్తులను వేరువేరుగా ఊరేగి ంపుతో గ్రామపురవీదుల గుండా భక్తుల సందర్శనార్థం తీసుకొచ్చి ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, సిఐ సర్వయ్యలు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చారు. అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ గణపతి పూజ, పుణ్యాహవచనం, విశేషసంకల్పం, రక్షసూత్రపూజ, యజ్ఞోపవీతధారణ, స్వామివారికి అమ్మవారికి భాషికధారణ, వస్త్రాల సమర్పణ, సుముహూర్తం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు, వేద పండితుల ఆశీర్వచనంతో స్వామివారి కళ్యాణాన్ని గురువారం తెల్లవారుజామున 1.45గంటలకు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీరభద్రస్వామి కళ్యాణాన్ని తిలకించి పుణీతులైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు, పుణ్యమూర్తి, విజయ్, అభిలాష్, వేదపండితులు బాలకృష్ణ, ఆలయ ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, దొంగల జనార్ధన్, బిక్షపతి, వెంకన్న, పలువురు ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బియ్యాల జనార్ధన్‌రావు వర్ధంతి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్‌రావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దోలి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ నేత, ఆదివాసి ఆత్మబంధువు, సామాజిక ఉద్యమనేత బియ్యాల జనార్ధన్‌రావు అని కొనియాడారు. 1996నుండి తెలంగాణ వ్యాప్తిలో నిరంతరం పోరాటాలు చేసిన వ్యక్తి అని అన్నారు. నీళ్ల నిధులు, నియామకాల కోసం పోరాటాలను నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో పరందామయ్య, బాలికల కళాశాల ప్రిన్సిపల్ సదానందం, గోవర్ధన్, పల్లి సుధాకర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు పర్వతగిరి విద్యార్థులు

మహబూబాబాద్,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):

ఈ నెల 28న సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని పర్వతగిరి పాఠశాల విద్యార్థులు భూక్య బిందు, జె.మంజునాథ్‌లు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా గురువారం వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు అభినందించారు. అభినందిన వారిలో ఉపాధ్యాయ బృందం నట్టే రవి, రవికుమార్, పెరుమయ్య, ఉమారాణి, ప్రభాకర్, కృష్ణ, శ్రీలత, పద్మ, పిడి శ్రీనివాసులు ఉన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. గురువారం ఎన్నికలు జరుగుతున్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్పి వెంట టౌన్ సిఐ దేవేందర్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల్లో మొత్తం జిల్లాలో 1663ఓట్లు ఉండగా 1571 ఓట్లు పొలైనట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 94.47శాతం ఓటింగ్ నమోదు అయినట్లు వారు తెలిపారు. వారి వెంట టౌన్‌సిఐ దేవేందర్, పోలింగ్ అధికారులు ఉన్నారు.

# వాహనం ఢీకొని గేదెకు తీవ్రగాయాలు

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మండలం జంగిలిగొండ శివారు రోకలిబండ తండా సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గేదెకు పాడిగేదెకు తీవ్ర గాయాలై య్యాయి. నేరడ శివారు బాల్య తండాకు చెందిన భూక్య మంగ్యకు చెందిన గేదెను రోజువారిగా మేతకు తొలుకొని వెళ్లగా రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో గేదె వెనుకభాగానికి బలంగా తగులడంతో నడుం విరిగిపోయిందని తెలిపారు. రోజు సుమారు 6లీటర్ల పాలు ఇచ్చేదని దాంతోనే తమ కుటుంబం జీవనం సాగిస్తున్నామని ఇప్పుడు జీవనోపాది కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. గేదెను ఢీకొట్టిన వాహనాన్ని అదుపులోకి తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# పార్టీ మార్పుపై ప్రచారాలు అవాస్తవం పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్

## సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి

తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డిసిసిబి డైరెక్టర్,తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డిలు అన్నారు.గురువరాం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ సార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని,దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మా కుటుంబంలో శుభకార్యాలు,సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి లను కొన్ని రోజులు కలవకపోవడంతో కొంతమంది తమపై దుష్ప్రచారాలు చేశారని అన్నారు.తాము కాంప్రగస్ పార్టీకి వ్యతిరేకం కాదని ఎమెమ్ల్యే యశస్విని రెడ్డి,నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు.మాజీ మంత్రి దయాకర్ రావు ఓ పెళ్లి ఫంక్షణ్ లో కలిసి మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు ప్రచారాలు చేశారని అన్నారు.రాబోయే స్థానిక



సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ,6 జెడ్పిటిసి,సర్పంచ్,ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు.ఇప్పటికైనా తమపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,ఎర్రబెల్లి రాఘవరావు,చాపల బాపురెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,నాయకులు గంజి దేవేందర్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగ సురేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రీనివాస్ చారి,అరవింద్,వెంకన్న యాదవ్,శంకర్,మహేష్ యాద వ్,వెంకట్‌రెడ్డి,భాస్కర్ రెడ్డి,చిదిరాల రవి,హేమంత్ నాయక్,ఆకుల రవి,మాలోత్ శంకర్,మల్లారెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంజ్యాజీనాయక్ పదవీవిరమణ

## -అంబేద్కర్ భావజాలాన్ని అనుసరించిన మంజ్యాజీనాయక్

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:

భారతీయ జీవిత భీమా సంస్థలో 2012లో సబ్‌స్టాఫ్‌గా విధులుల్లో చేరి అంచెలంచెలుగా ఎదిగి హెచ్‌జిఎ హోదాలో మాళోతు మంజ్యాజీనాయక్ నేడు పదవీవిరమణ పొందుతున్నారు. కురవి మండలంలోని బలపాల శివారు లింగ్యతండాలో 1965లో మాళోతు భీమానాయక్-తీత్రిబాయి దంపతులకు జన్మించిన మంజ్యాజీనాయక్ చిన్ననాటి నుండి అంబేద్కర్ భావజాలాన్ని పునికిపుచ్చుకొని అ దిశగా తన జీవన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎల్‌ఐసిలో ఉద్యోగం చేస్తూనే అనేక సేవా కార్యక్రమాల్లో చేసి ప్రజల హృదయాల్లో నిలిచారు. తండాలో పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికై తాను స్వతహాగా విద్యాలయాన్ని స్థాపించి అనేకమంది చిన్నారులకు చదువునేర్పి వారు ఉన్నతస్థాయికి చేరుకోవడంలో కీలకపాత్ర పోషించారు. మంజ్యాజి వద్ద చదువు నేర్చుకున్న వారు ఇప్పుడు వివిధ హోదాల్లో ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. తండాలో ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి ధైర్యం చెబుతూ వారికి ఎల్లవేళలా అండగా నిలబడ్డాడు. తన సేవలు తండాకే పరిమితం కాకుండా రాష్ట్రానికి ఉపయోగపడాలని గిరిజన విద్యావంతుల సిండికేట్‌లో అడుగుపెట్టారు. గిరిజనులందరిని ఏకతాటిపైకి తీసుకరావడానికి కీలకభూమిక పోషించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో తనవంతు కృషిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవిస్తే రాష్ట్రామే కాకుండా జిల్లాలు, మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, మా పిల్లల జీవితాలు బాగుపడుతాయని ప్రజలకు, విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చారు. జీవితభీమాలో ఉద్యోగం చేస్తూనే సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను ఏకం చేసి వారికి అండగా నిలిచారు. మంజ్యాజీనాయక్ ఉద్యోగం వచ్చిన తర్వాత తన స్వార్థాన్ని చూసుకోకుకుండా తాను పుట్టిపెరిగిన గ్రామానికి, జిల్లా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగరిత్యా తన పని కాకున్నా కార్యాలయానికి వచ్చిన కస్టమర్లతో స్నేహభావంతో మెలిగి వారి కావాల్సిన పనులను పూర్తిచేయించి వారిని ఆనందంగా తిరిగి పంపించేవారని, అంకితభావంతో విధులు నిర్వహించేవారని ఏజెంట్ మిత్రులు చెప్పారు. అంతేగాకుండా తోటి ఉద్యోగస్తులతో స్నేహభావంతో ఉంటూ అందరిని అప్యాయంగా పలకరించేవారని ఉద్యోగస్తులు చెబుతున్నారు. మంజ్యాజీనాయక్ పదవీ విరమణ అనంతరం కూడా తన సేవలను ఇలాగే కొనసాగించాలని తండావాసులే కాకుండా జిల్లా ప్రజలు, మిత్రులు ఆకాంక్షిస్తున్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 51వ మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి శ్రీ అన్నపూర్ణ కాశీవిశ్వేవ్వర్ల వారి కల్యాణ మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. భక్తి శ్రద్దలతో అభిషేకాలు, గణపతిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలను అర్ధరాత్రి వరకు అంగరంగ వైభవంగా జరిగింది. ఉప్పల కృష్ణ నివాసం నుంచి అమ్మవారి అలంకరణ, స్వామి వారి అలంకరణ అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై కోలాట మహిళల జయజయ ధ్వనుల మధ్య జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు, అక్కడి నుంచి గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన కల్యాణ మండపం వరకు ఎదుర్కోళ్లను నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఉప్పల వెంకయ్యగుప్తా-వెంకటమ్మ దంపతుల కుమారులు ఉప్పల కృష్ణ-కుసుమ, అశోక్‌కుమార్-పద్మలు కళ్యాణం కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బొంగు లావణ్య జంగయ్యగౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, సందగళ్ల సతీస్, తాడూరి శిరీష పరమేష్, సుర్వి నర్సింహా, దాడి సురేందర్‌రెడ్డి, ఊడుగు రమేష్, గోశిక నర్సింహా, ఊడుగు రమేష్, ముత్యాల భూపాల్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, చింతల తిరుమల్‌రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల రవి, బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, బడుగు మాణిక్యం, పోలోజు రాజు, కొసనం రాంరెడ్డి, కాసుల రఘు, మునుకుంట్ల సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. కల్యాణ అనంతరం లింగోద్భవ సమయంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

## -భారీగా పోలింగ్ నమోదు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పది మండలాల్లోగురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌మాలేపాటితెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా డివిజన్ పరిధిలోని పది మండలాలలోని 11 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించిన పోలింగ్ 1314 మంది ఓటర్లకు గాను 1248(741 మంది పురుషులు),507 మహిళలు) ఓటర్లు (94.98శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటర్ల పోలింగ్ పకడ్బందీగా, పటిష్ట నిర్వహణకు మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేస్తూఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్‌వివరాలను అందుబాటులో ఉంచారు. పట్టణంలోని రెండు పోలింగ్ కేంద్రంలో 775 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటే మిగిలిన 9 మండలాలలోని 9 పోలింగ్ కేంద్రాలలో 573 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. 56/42/39(92.86శాతం), వేములపల్లి-189 పోలింగ్ కేంద్రంలో తెలిపారు.




# ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల

చిన్నగూడూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఎన్నికల్లో ఉదయం 10గంటల తర్వాత ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 15ఓటర్లు ఉండగా 14మంది తమ ఓటును వినియోగించుకున్నారు. మండలంలో 93శాతం ఓటింగ్ నమోదు అయిందని ఎన్నికల నోడల్ అధికారి తరంగిణి తెలిపారు. ఎన్నికల కేంద్రాన్ని మరిపెడ సిఐ రాజ్‌కుమార్ పరిశీలించారు. వారి వెంట స్థానిక ఎస్సై ఝాన్సీ, సిబ్బంది ఉన్నారు.

# గుండంరాజుపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

చిన్నగూడూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



మండలంలోని గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో డిఈవోగా దొంతు వివేక్, ఎంఈవోగా విష్ణు, ప్రధానోపాధ్యాయులుగా సింధుప్రియలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం ఖదిరుద్దిన్, సురేష్, వీరేందర్, పి.వీరేందర్, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాద్గార్‌పల్లిలో చింతరెడ్డి ప్రత్యేక పూజలు

## -మైసమ్మకుంటతండాలో అన్నదానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు, అలయ ధర్మకర్త చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో అన్నదానం చేశారు. శ్రీ భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మి చెన్నశ్వరస్వామి, శ్రీపార్వతి వర్ధిని సమేత అగస్తేశ్వరస్వామి వారి దేవాలయంలోస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు వందలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు. మైసమ్మకుంటతండాలో అన్నదానం:మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని మైసమ్మకుంటతండాలో గురువారం మహాశివరాత్రిని పురస్కరించుకొనిరెండో రోజు శ్రీశ్రీశ్రీ పృధ్వీ లింగేశ్వరస్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ధనావత్ భాస్కర్‌రావునాయక్ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నెల రోజుల్లో నమూనా గృహాలు పూర్తి

గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా గృహాల నిర్మాణాలు మార్చి నెలాఖరుకల్లా పూర్తవుతాయని హౌజింగ్ కార్పోరేషన్ ఎఇలు షేక్ లాల్‌సాహెబ్, భిక్షపతిలు తెలిపారు. గూడూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణ పనులను గురువారం వారు పరిశీలించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రస్తుతం 13 మండలాల్లో ఇందిరమ్మ నమూనా గృహాల నిర్మాణ పనులు వివిధ స్థాయిల్లో ప్రగతిలో ఉన్నాయన్నారు. వీటిల్లో మరిపెడ, మహబూబాబాద్, దోర్నకల్ మండలాల్లో ఈ గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. స్థల కేటాయింపులో చోటు చేసుకున్న జాప్యం వల్ల ఇంకా 5 మండలాల్లో నమూనా గృహాల నిర్మాణాలు ప్రారంభం కాలేదని, వాటికి త్వరలో స్థల కేటాయింపు జరిగే అవకాశం ఉన్నందున వాటి నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. వాస్తవానికి ఈ నమూనా గృహాల నిర్మాణాలు ప్రభుత్వ మార్గదర్శనాల ప్రకారం 42 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉండగా తాము 30 రోజుల్లోనే పూర్తి చేసే దిశగా ప్రయత్నిస్తున్నామని, నిర్మాణాలు పూర్తిగా హౌజింగ్‌శాఖ ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మఇళ్లకు కేటాయిస్తున్న రూ.5 లక్షల మొత్తంతోనే నమూనా గృహాల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. లబ్ధిదారులు కూడా ఈ విధమైన నిర్మాణాలనే చేపట్టడం ద్వారా ప్రభుత్వం అందించే సాయంతో సరిపెట్టుకోవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు లోబడి మాత్రమే లబ్ధిదారులు గృహనిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ నిర్మాణాలకు సంబంధించి మండలానికి ఇద్దరు తాపీ మేస్త్రీలకు ప్రభుత్వం శిక్షణ కూడా ఇస్తున్నదన్నారు. లబ్ధిదారుడు సర్వే సమయంలో ఫోటో దిగిన ఖాళీ స్థలంలో మాత్రమే గృహ నిర్మాణం చేపట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం ఎఇలు చేసారు.

## ఏజెన్సీలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్
## గంగారంలో నూరు శాతం

గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏజెన్సీలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఒకరోజు ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది పోలింగ్ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోగా గురువారం ఉదయం నిర్దేశిత సమయం 8 గంటలకే పోలింగ్ మొదలైంది. పోలింగ్ తొలుత కొంత మందకొడిగా ప్రారంభమైనా ఆ తర్వాత వేగం పుంజుకుంది. పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గూడూరు మండలంలో మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 82 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గంగారం మండలంలో 39 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 39 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా కొత్తగూడ మండలంలో 113 మందికి గాను 107 మంది తమ ఓట్లు వేసారు. గంగారం మండలంలో నూరుశాతం పోలింగ్ నమోదు కాగా గూడూరులో 91 శాతం, కొతగూడలో 94 శాతం పోలింగ్ జరిగింది. ఇక కేసముద్రం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 87 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 76 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 87శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను పోలీసు బందోబస్తు మధ్య నల్లగొండకు తరలించారు.



## చక్కతండాలో నిలిచిపోయిన భగీరథ సరఫరా

గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని చక్కతండాలో మిషన్ భగీరథ పైపులైన్‌లో ఏర్పడిన అంతరాయం కారణంగా మూడు రోజులుగా ఆ తండాకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. తండాలో భగీరథ ఓహెచ్‌ఎస్‌ఆర్ ఉన్నప్పటికీ దానిని ఉపయోగించకుండా మొదటి నుండి డైరెక్టు పంపింగ్ ద్వారానే మంచినీటిని అందిస్తున్నారు. కాగా తండాలోకి వచ్చే పైపులైన్ గేట్‌వాల్ వద్ద పైపుల్లో ఏదో తట్టుకొని నీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైన్




మరమ్మతు జరగపోవడంతో గురువారం సాయంత్రం వరకు కూడా నీటి సరఫరా పునరుద్దరణ జరగలేదని తెలుస్తున్నది. దీంతో గురువారం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ ద్వారా తండావాసులకు నీటిని అందించారు. యుద్దప్రాతిపదికన మరమ్మతుల పనులు చేపట్టకపోవడం వల్ల భగీరథ నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నామని తండావాసులు తెలిపారు. భగీరథ అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ ద్వారా మంచినీటి సరఫరాను పునరుద్దరించాలని తండావాసులు కోరుతున్నారు. అదేవిధంగా మంచినీటి సరఫరా కొరకు గతంలో మాదిరిగా చెరువు ప్రాంతంలోని నల్లాల బావి పైపులైన్‌ను పునరుద్దరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా డిపార్టుమెంట్‌కు చెందిన జెసిబి అందుబాటులో లేని కారణంగా వెంటనే పునరుద్దరణ పనులు చేపట్టలేకపోయామని, శుక్రవారం తండాకు భగీరథ నీరు అందేలా పనులు చేపడతామని సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

## తునికాకు టెండర్లు వెంటనే పిలవాలి
### న్యూడెమోక్రసీ నాయకుల డిమాండ్

గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు రెండవ పంటగా జీవనాధారమైన తునికాకు సేకరణకు సంబంధించి సంబంధిత యూనిట్లకు వెంటనే ప్రభుత్వం టెండర్లు పిలవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి కృష్ణ, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం గూడూరు మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. అనంతరం నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ ఆకు నాణ్యత తదితర విషయాల్లో ముందు చూపుతో నిర్వహించే పనుల్లో నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతున్నదని ఆరోపించారు. ఇంతవరకు తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవకపోవడం విచారకరమన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని, టెండర్లు పూర్తి చేసి ప్రూనింగ్ జరిపించాలని కోరారు. కల్లాల్లో తునికాకు కట్టలను ఉల్టాపల్టా చేసేందుకు చెల్లించే కూళ్లు, కల్లేదారులకు ఇచ్చే కమీషన్‌ను గతంలో కంటే 30 శాతం పెంచాలన్నారు. తునికాకు సేకరణలో కూలీలు వన్యమృగాల బారిన పడి మరణిస్తే వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ బోనస్‌లను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఖనిజ సంపదను దోచిపెట్టడానికి ఆదివాసీ చట్టాలను చుట్టాలుగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి సనప సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కోడి సోమయ్య, జిల్లా, మండల నాయకులు ఎస్‌కె మదార్, రణధీర్, జీవన్, భాస్కర్‌రెడ్డి, బానోతు ఉష్ణ, పోలూరి శ్రీనివాస్, అలకుంట్ల సాయిలు, కందగట్ల సురేందర్, శంకర్, రాంబాబు, మధు, సమ్మయ్య, శ్రీను, మల్లయ్య, వీరమల్లు, ఉమ, అరుణ, సుమలత, సోమేష్, బలరాం, కోటమ్మ, జ్యోతి పాల్గొన్నారు.






## ఫోటోగ్రాఫర్‌ను పరామర్శించిన సమ్మయ్యగౌడ్

కేసముద్రం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శీను ఇటీవల పక్షవాతంతో అనారోగ్యానికి గురికాగా ఆయనను కేసముద్రంకు చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు మనోధైర్యం కల్పించి



ఆర్థికసాయమందించారు. తమ సంస్థ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట చీకటి కిరణ్, బండారు గోపి, పబ్బతి సారంగం, ఎం యాకయ్య, రేగుల వెంకటరమణ, ఎనల్ల సత్యనారాయణ, సిహెచ్ శ్రీను, కళాధర్, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## కొడవలితో దాడి కేసులో అరెస్టు

కేసముద్రం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వదినపై కొడవలితో దాడి చేసి గాయపరచిన కేసులో మండలంలోని కోమటిపల్లి శివారు మూలస్తంభంతండాకు చెందిన నూనావత్ రమేష్‌ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. నూనావత్ రాజీపై ఆమె మరిది అయిన రమేష్ ఇంటి స్థలం విషయంలో తలెత్తిన గొడవ నేపథ్యంలో కొడవలితో దాడి చేయగా రాజీ తలకు, కుడి చేతికి, వీపు మీద తీవ్రగాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు. ఆమె భర్త రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన రమేష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన నాయకులు

కేసముద్రం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డిలు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయనవెంట ఆయా సంఘాల నాయకులు చీకటి వెంకట్రామనర్సయ్య, హుస్సేన్, ఎన్ నర్సింహరాజు, బి సురేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో డెకరేషన్ సామాగ్రి దగ్ధం

గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్నిప్రమాదంలో ఇల్లు పాక్షికంగా దగ్ధం కాగా అందులో ఉన్న డెకరేషన్ సామగ్రి దగ్దమైన సంఘటన బుధవారం రాత్రి గూడూరులో జరిగింది. గూడూరుకు చెందిన డెకరేషన్ ఆర్టిస్ట్ మేర్గు భరత్ పలు శుభకార్యాలకు సౌండ్స్‌తో పాటు డెకరేషన్ ఏర్పాటు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. తనకు చెందిన డెకరేషన్ సామాగ్రిని గ్రామపంచాయితి రోడ్డులో ఉన్న తన పెంకుటింట్లో పెట్టి ఉంచాడు. కాగా బుధవారం రాత్రి విద్యుత్ షాక్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు లేచి ఇంటికి నిప్పంటుకుంది. ఈ మంటలను చూసి వెంటనే అక్కడ గుమికూడిన వారంతా పైపునీళ్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి సర్వీస్‌వైర్లను తొలిగించారు. మహబూబాబాద్ నుండి ఫైరింజన్ వచ్చే సరికే చాలా వరకు మంటలను ఆర్పివేయగా అగ్నిమాపక సిబ్బంది కూడా నీటిని కొట్టి పూర్తిగా నిప్పును ఆర్పివేసారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డికూడా తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో సౌండ్‌బాక్సులు, డెకరేషన్ సమాగ్రి, ఫర్నీచర్ పూర్తిగా దగ్దమైందని, సుమారు రూ.10 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు మేర్గు భరత్ తెలిపాడు. దీనిపై గురువారం పోలీస్‌స్టేషన్‌లో ధరఖాస్తు కూడా ఇచ్చినట్లు తెలిపాడు. ఇదిలా ఉండగా అగ్నిప్రమాదం వల్ల నష్టపోయిన భరత్‌ను మాజీ ఎంపిపి రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో పలువురు గురువారం పరామర్శించారు.

# కోటగుళ్ళలో మహా శివరాత్రి జాగరణ

**గణపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలీ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ

నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం

కళ్యాణ క్రతువులు నిర్వహించిన తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు

కళ్యాణోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రాజేశ్వరప్రసాద్, నవీన్ కుమార్ దంపతులు

భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

## కలెక్టర్ ప్రావిణ్య..

**ప్రభాతవార్త సుబేదారి:**
వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు.

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది.

అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.





# జగ్గన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ

**ములుగు జిల్లా, ప్రభాత వార్త:**
ములుగు మండలం జగ్గన్నపేటలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు సందర్శించి అవసరమైన మరమ్మతు పనులను ఐటీడీఏ పీవో ఏటూరునాగారం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ బృందంతో కలిసి పరిశీలించారు. కిచెన్ డైనింగ్ ఏరియాను పరిశీలించి, రెండు ప్రాంతాలలో ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఆవరణను శుభ్రంగా ఉంచాలని హెడ్ మాస్టర్/వార్డెన్లను ఆదేశించారు. ప్రతిసారీ విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులను పరిశీలించి, పని నాణ్యత పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. డార్మిటరీ భవనాన్ని పరిశీలించి, కిటికీలకు మెష్‌ను అమర్చాలని, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్‌ల మరమ్మత్తులు, పెయింటింగ్‌లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని ఇంజనీర్లను ఆదేశించారు. జిసిసి ఆహార పదార్థాల సరఫరా, ఆహార పదార్థాల సరైన నిల్వ, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, అనుసరించిన రోజువారీ మెనూ మొదలైన వాటిపై ఉన్న సమస్యలతో హెడ్ మాస్టర్/వార్డెన్‌తో విచారించారు. తనిఖీ సమయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ డి.వీరభద్రం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్, సంబంధిత హెడ్ మాస్టర్/వార్డెన్, సిబ్బంది, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంట ఉన్నారు.





# పులికాదు... హైనా..



**దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలం తొగర్రామయ్యపల్లిలో ఓ రైతు చేనులో పులిపాద ముద్రలు ఉన్నట్లు తెలియడంతో అటవి శాఖ అధికారులకు గురువారం సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సోమనాయక్ స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి వచ్చి పాదముద్రలను పరిశీలించారు. అయితే పులి పాదముద్రలు చాలా పెద్దగా ఉంటాయని గోర్ల గుర్తులు పడవని, ఇక్కడ గోర్ల గుర్తులు అధికారులు నిర్ధారించారు. అవి పులి అడుగులు కాదని హైన.. లేదా... కొండ్రిస్ అడుగులు అయి ఉండవచ్చని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్నదాతలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రంజిత్‌కుమార్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

# నీటి సరఫరాపై అధికారులు పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
త్రాగునీరు, సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటిపారుదలశాఖ అధికారులతో నీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సమీక్షించారు. రిజర్వాయర్లలోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని నీరువృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరువృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్. ఈ. సుధీర్, స్టేషన్ ఘన్పూర్ ఈ. ఈ. వినయ్ బాబు, జనగాం ఈ .ఈ. లు ప్రవీణ్, మంగీలాల్, హనుమకొండ ఈఈ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**నర్మెట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నతపాఠశాల ఆవరణలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 31మంది ఓటర్ ఉండగా 30మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అబ్బయ్య, ఎస్సై నగేష్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తాసిల్దార్ రామాంజనేయ చార్యులు ఎమ్మార్ఐ సాయిబాబ పర్యవేక్షించారు.

